# తెలుగు పరీక్షకు 7,846 మంది విద్యార్థులు హాజరు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటరావు



ప్రభాతవార్త సూర్యాపేట : జిల్లాలో **32** పరీక్షా కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు **7,846** మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్ కోర్సుల్లో **6706** మంది విద్యార్థులకు గాను **6460** మంది హాజరుకాగా **246** మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు.

2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 1, మార్చి 2024 | 16 పేజీలు

# మెగా డీఎస్సీ
## నోటిఫికేషన్ విడుదల




- నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలుపుకున్న ప్రభుత్వం
- 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- 2023 నోటిఫికేషన్ రద్దు
- పాత అభ్యర్థులు తిరిగి ధరఖాస్తులు చేయాల్సిన అవసరం లేదు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం గురువారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎంతోమంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. కోచింగ్‌లకు వెళ్ళారు. రాత పరీక్షకు సిద్ధం అవుతున్న తరుణంలో శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అప్పటి ప్రభుత్వం డీఎస్సీ రాత పరీక్షను వాయిదా వేసింది. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్ని భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలుపుకుంది. దీంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించారు.

వివరాలు 2లో..






## నైపుణ్య అభివృద్ధి నూతన జాతీయ విద్యా విధానం ప్రధాన లక్ష్యం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి **29** ప్రభాతవార్త : నైపుణ్య అభివృద్ధి సంయులిత తత్వం ఆవిష్కరణలకుజాతీయ విధానం అత్యంత ప్రాధాన్యం కల్పించిందని నాగపూర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా॥కల్పనా ప్రవీణ్ పాండే అన్నారు.గురువారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో "ఉన్నత విద్య పరివర్తనలో జాతీయ విధానం **2020** పాత్ర" అనే అంశంపై జరిగిన చర్చ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ విద్యావిధానం యొక్క అమలు తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు.

16లో...

## తెలంగాణలో కమలం
# వికసించేనా...?



- కారు పార్టీకి హ్యాండిచ్చింది అందుకేనా..!
- అధికార కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమంటున్న బిజెపి శ్రేణులు
- పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వ్యూహాత్మక అడుగులు
- వాడిపోతున్న గులాబి పార్టీ



నల్లగొండ ప్రభాతవార్త : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తాము ఒంటరిగానే పోటీచేస్తామని బిజెపి అగ్రనేత హమీద్‌షా ప్రకటించిన విషయం విధీతమే. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోర పరాజయం పాలైన గులాబి పార్టీ వ్యూహాత్మకంగా లోక్ సభ ఎన్నికల్లో బిజెపితో దోస్తీ కడుతుందన్న ఊహాగానాలు గత కొంత కాలంగా వినపడ్డ విషయం విధీతమే. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు త్వరలోనే హస్తినా టూర్ ఉంటుందని లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అగ్రనేతలతో చర్చించవచ్చనే ఊహాగానాలు గత పక్షం రోజుల నుండి వెలువడుతున్న విషయం విధీతమే. కాగా బిజెపి అగ్రనేత హమీద్‌షా ఇటీవలనే తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని స్పష్టం చేయడంతో ఒకింత గులాభి అధినేత కేసిఆర్‌కు కమలం పార్టీ షాకిచ్చినట్లయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడమే కాకుండా రాష్ట్రంలో

2లో...

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి

మూత పడిన ప్రభుత్వ పాఠశాలలన్నింటిని తిరిగి తెరవాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని తగిన సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేయాలనే ధృఢ సంకల్పంతో ఉన్నారు. ఈ క్రమంలోనే అధికారులు అందుకు కావాల్సిన చర్యలను తీసుకోవాలని విద్యవ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 11,062 పోస్టులను కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2629, బాషా పండితులు 727, ఎస్జీటీలు 6508, పీఈటీలు 182 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రత్యేక కేటగిరిలో స్కూల్ అసిస్టెంట్‌లు 220, ఎస్జీలు 796 పోస్టులు ఉన్నాయి. గత సంవత్సరం సెప్టెంటర్ 6న 5089 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. సదరు నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా 11,062 పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత నోటిఫికేషన్ ద్వారా ధరఖాస్తులు చేసుకున్న వారు తిరిగి ధరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తమాత్రం మాత్రం రూ.1000 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 4 నుండి ఏప్రిల్ 02 వరకు అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించారు. పరీక్షా తేదీల షెడ్యూల్డ్‌ను తరువాత ప్రకటించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాత 10 జిల్లాలతో పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మొత్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సారి డీఎస్సీని పకడ్భందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లోని ప్రతీ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సన్నాహాలు చేస్తుంది. గత ఏడాది విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 1,77,502 మంది అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ధరఖాస్తు చేసుకున్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాత పరీక్ష వాయిదా పడడంతో కొత్త ప్రభుత్వం పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా కొన్ని పోస్టులను కలిపి కొత్త నోటిఫికేషన్ జారీ చేయడంతో నిరుద్యోగులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలల పునఃప్రారంభం నాటిని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి గావించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకుండా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం నాణ్యమైన విద్యను అందించేలా విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. పాఠశాలలో మౌళిక వసతులను సైతం కల్పించేందుకు మన ఊరు మన బడి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఏది ఏమైనప్పటికి మౌళిక సౌకర్యాలు కల్పింపడంతో పాటు ఉపాధ్యాయులను నియమించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

## తెలుగు పరీక్షకు 7,846 మంది విద్యార్థులు హాజరు

మొదటి పేజీ తరువాయి

వృత్తివిద్యాకోర్సులో 1,520 మంది విద్యార్థులకు 1,386 మంది విద్యార్థులు హాజరు కాగా 134 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8226 మంది విద్యార్థులకు 7846 మంది విద్యార్థులు హాజరు కాగా 380 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఎక్కడ మాస్ కాపీంయింగ్ కేసులు నమోదు కాలేదు. విద్యార్థులు డిబార్ కాలేదు. పరీక్షలను పకడ్భందీగా నిర్వహిస్తున్నట్లు కృష్ణయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. సజావుగా పరీక్షలు జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని సూచించారు. ఎంతమంది విద్యార్థులు హజరయ్యారు అనే విషయాన్ని ఛీఫ్ సూపరిండెండెంట్‌ను అడిగి తెలసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కోదాడలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 1911 మంది విద్యార్థులకు గాను 1837 మంది పరీక్షలకు హాజరు కాగా 74 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సిట్టింగ్, ఫ్లాయింగ్ స్క్వాడ్‌లు, డెస్క్ సభ్యులు ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తూ పకడ్భందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు.

## రాజాపేటలో స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట కొత్త కాలనీలో మరణించిన కొంతం రాజ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ బుధవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, ప్రవీణ్, సత్యం, ప్రశాంతన, నాని, భాను, భరత్, గణేష్, అవినాష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమలం వికసించేనా...?

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడమే కాకుండా రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి టీం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంపై దృష్టిసారించి ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు పరుస్తామని ప్రకటించిందే తడువుగా ఈ నెల ఆకరిలోగా సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుచబోతున్నామని సీఎం రేవంత్ టీమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలపై అధికార హస్తం పార్టీ ఫోకస్ పెట్టి గెలుపు గుర్రాలను భరిలో దించాలని పది నుంచి 15 సీట్లలో విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తుంది. కాగా గతంలో తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని విధంగా కమలం పార్టీ నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకొని ఓటు బ్యాంకు శాతం పెంచుకోవడంతో పాటు నిర్మాణాతమ్మకంగా పార్టీని భలోపేతం చేస్తూ వస్తుంది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఎన్నికలు వచ్చినప్పుడల్లా మాత్రమే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిఆర్ఎస్‌ను నామమాత్రంగా విమర్శించడం వలన ముఖ్యంగా డిల్లీ లిక్కర్ కేసులో కల్లకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడం బండి సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించక పోవడం, రాష్ట్రంలో కమలం పార్టీకి కొంత మైనస్ అనే చర్చ రాజకీయ వర్గాల్లో సైతం జోరందుకుంది. మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు ఉండగా గతంలో బిజెపి గెలుచుకున్న నాలుగు ఎంపి స్థానాలకు రెట్టింపుగా మరో నాలుగు ఎంపి స్థానాలు గెలువాలని వ్యూహరచనతో బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. క్రమ క్రమంగా తెలంగాణ రాష్ట్రంలో గులాభి పార్టీ గ్రాఫ్ పడిపోతుండటం తామే అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగాలని 2028 తెలంగాణ టార్కెట్‌గా రాష్ట్రంలో అధికారం చేపట్టాలని ఒంటరి పోరుకు సిద్దం అవుతుంది. డిల్లీలో దోస్తి గల్లిలో కుస్తీ అన్న అపవాదాన్ని తొలగించడమే లక్ష్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టడానికి డిల్లీ బిజెపి పెద్దలు లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను రచిస్తున్నారు. కాగా బిఆర్ఎస్ పార్టీ ఎలాగైన తన ఉనికిని చాటుకోవాలని కేసిఆర్ గులాభి శ్రేణులతో లోక్ సభ ఎన్నికలపై తమ అనుచరులతో రహస్య సమావేశాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకొని కమలం వికసిస్తుందా.. ఐదు నుంచి పది స్థానాలు గెలుచుకొని గులాభి పార్టీ తన ఉనికిని నిలబెట్టుకోవాలని వ్యూహాత్మకంగా గులాభి పార్టీ పావులు కదుపుతుంది. తెలంగాణలో పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తున్నామని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణలో ఉన్న ఆర్థిక సంక్షోభాన్ని వివరిస్తూ తమది ప్రజాప్రభుత్వమని నిరూపించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి అగ్రనేతలు సోనియా రాహుల్, ప్రియాంక మల్లికార్జున్ కార్గెల నేతృత్వంలో లోక్ సభలో విజయం సాధించడానికి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, వ్యూహరచన చేస్తున్నారు. మరి ఏ పారీ పార్లమెంట్ ఎన్నికల్లో పగా వేస్తుందో వేచి చూడాలి.

## మృతుల కుటుంబానికి గౌటే ఫౌండేషన్ సాయం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలోని కొత్త కాలనీలో మరణించిన కొంతం రాజుకి గురువారం గౌటే ఫౌండేసన్ ఆధ్వర్యంలో గౌటే పద్మ లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రుడులు గౌటే రాజు(మాజీ వార్డు సభ్యులు), బిల్లకూరి నరసయ్య, సున్నం బట్టి రాజు, రామ్‌గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, బిల్లకూరి కృష్ణ, కాకల్ల భరత్, గౌటే కృష్ణ, వెంకటేష్, గౌటే భాస్కర్, గాండ్ల వెంకటేష్, గొల్లపల్లి సాయి, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఇండ్ల పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నందున కుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెదావఖానా వైద్యులు హరినాథ్, సిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




## పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించవద్దు

**నడిగూడెం, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :**

ఆటో డ్రైవర్‌లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించవద్దని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో ఆటో డ్రైవర్‌లకు ట్రాఫిక్ అవైర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. పరిమితికి మంచి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కిస్తే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆటోల్లో డెక్కు, మ్యూజిక్ సిస్టం తొలగించాలన్నారు. డ్రైవర్‌కు ఇరుపక్కల ప్రయాణికులు కూర్చోవద్దని అన్నారు. సరైన డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## బీజేపీ రాష్ట్ర జిల్లా పెద్దలకు ఘన సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**

బీజేపీ పార్టీలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గంలో ముఖ్యమైన పదవులకు నియమితులైన రాజాపేట మండల పెద్దలకు గురువారం ఘనంగా సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరు అశోక్ గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా భూక్య శ్రీనివాసులు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుగా బుల్లెట్ మాధురి చంద్రలు నియమితైలవగా శాలువాలు, పూలమాల, ప్రత్యేక జ్ఞాపకాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, 99వ బూత్ అధ్యక్షులు బిర్రు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో చైర్మన్‌గా రాములు

### నెగ్గిన అవిశ్వాస తీర్మానం





**నడిగూడెం, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్‌పై డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మాణానికై సంబంధిత అధికారులకు విన్నవించిన నేపథ్యంలో గురువారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణం కార్యక్రమం నిర్వహించారు. 12 మంది డైరెక్టర్‌లకు గాను 10 మంది డైరెక్టర్‌లు సమావేశానికి హాజరయ్యారు. జిల్లా సహకార సంఘం అధికారి ఎస్.పద్మ సూర్యాపేట అసిస్టెంట్ రిజిస్టార్ ఏ.పద్మజ, కోదాడ అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మాణ సమావేశం నిర్వహించారు. సింగిల్‌విండో ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న గుండెపురి రాములును మెజార్టీ డైరెక్టర్‌లు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. 10 మంది డైరెక్టర్‌లు ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా అదికారుల సమక్షంలో తీర్మానించారు. పూర్తి మద్దతు తెలిపారు. దీంతో అదికారులు రాములును చైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. 2023 డిశంబర్ 27న 9 మంది డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని డీసీవోకు విన్నవించారు. ఈ ఏడాది జనవరి 20న అవిశ్వాస తీర్మాణం సమావేశం జరగాల్సి ఉండగా ఉప్ప రమేష్ హై కోర్టు ట్రిబునల్‌ను ఆశ్రయించడంతో స్టే ఇచ్చింది. దీంతో అవిశ్వాస తీర్మాన సమావేశం వాయిదా పడింది. తిరిగి కోర్టు అవిశ్వాస తీర్మాన ఎన్నిక జరపాలని ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అజయ్‌కుమార్ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, సింగిల్‌విండో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తుంది

**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, ఉపాధి హామీ పథకాన్ని ఆధార అనుసంధానాన్ని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మగ్దుం భవన్‌లో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. పని జరిగే ప్రాంతంలో రెండుసార్లు ఫోటో విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఆధార్ సీడింగ్ ఉపసంహరించుకోవాలన్నారు. లోడింగ్ శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చెడు బుద్ధి ఉష వేముల బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు కాగిత వెంకన్న, శంకర్ నాయక్, ఇరిగి సంజీవ, వెంపటి శ్రీనివాస్, అమర సింగ్, నేరెళ్ల సైదులు, భూతరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్యశిబిరం



**నడిగూడెం, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :**
మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో గురువారం సీఎస్సీ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 59 రకాల పరీక్షలను నిర్వహించారు. అనారోగ్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులంతా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో.ఆర్డినేటర్ శ్రీనివాస్, జావిద్, కార్తీక్, అంగన్‌వాడీ టీచర్‌లు భాగ్యమ్మ, సరోజన, లక్ష్మీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష

### 439 మంది గైర్హాజరు



**నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:**
ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం 14,090 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 13,651 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్ ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్‌లో 11,785 మంది, ఒకేషనల్‌లో 1866 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. రెండవ సంవత్సరం ఇంగ్లీషులో మొత్తం 439 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. జనరల్‌లో 321 మంది విద్యార్థులు, ఒకేషనల్‌లో 118 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండ్, 50 మంది డిపార్ట్మెంట్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్ తెలిపారు. ఉదయం 9 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను అధికారులను అనుమతించలేదు.

## మణుగూరు ఓసీ విస్తరణ భూములు పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి29 ః**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ భూములను గురు వారం భూ సేకరణ అధికారి టీ. సుమ మణుగూరు తహ సీల్దార్ రాఘవరెడ్డి, ఏరయా సింగరేణి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మణుగూరు ఓసీ పీవో కార్యాలయంలో సింగరేణి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఓసీ విస్తరణకు అవసరమైన భూముల వివరాలు, భూసేరణకు సంబంధించిన అంశాలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**–ఈ నెల 3,6న పిసా గ్రామసభలు**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ భూములకు సంబంధించి భూసేకరణ కోసం ఈ నెల 3,6 తేదీల్లో పిసా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మణుగూరు తహాసీల్దార్ వి. రాఘవరెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 3న ఉదయం 11:00గంటలకు రామానుజవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 6న తిర్లాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11:00గంటలకు పిసా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని పీసా కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు అందరూ గ్రామ సభకు హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

## ట్రాన్స్ ఫార్మర్ కుండీలు ధ్వంసం చేసి కాంఎర్ వైర్ చోరీ

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం జాల గ్రామ పరిధిలోని రైతు గుంటి మధుసూధన్ రెడ్డి, మొగిలి వెంకటయ్య వ్యవసాయ బాగుల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ కుండీలను పగలగొట్టి అందులోని కాపర్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి దొంగిలించినట్టు గురువారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి




**నడిగూడెం, ఫిబ్రవరి29, ప్రభాతవార్త :**
ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చునని సిరి ఫౌండేషన్ చైర్మన్ ములుగూరు గోపి అన్నారు. గురువారం మండలంలోని చెన్నకేశవాపురం, కరివిరాల, కగితరామచంద్రాపురం గ్రామాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూసారం పెరగాలంటే పశువుల పెంట, గణజీవామృతం, ద్రవజీవామృతం, పచ్చిరొట్టె ఎరువులు ఉపయోగించాలన్నారు. చీడ, పీడల నివారణకు ఆవు మూత్రం, పేడ, పుల్లటి మజ్జిగ, తదితర కాషాయాలను ఉపయోగించి తయారు చేసి సమర్ధవంతంగా నివారించవచ్చునని అన్నారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## విజయ సంకల్పయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలి

### నాగం వర్షిత్ రెడ్డి



**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:**
మార్చి 1వ తేదీన నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్ప యాత్రను ముగింపు సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుగు నాడం వర్షిత్ రెడ్డి బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురూరం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్దరంలో మూడోసారి బీజేపీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు నూకల నరసింహారెడ్డి, భూపాల్, పెరిక మునికుమార్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా

### –పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి29 ః**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఓబీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరులోని తన నివాసంలో ఐఎన్‌టీయూసీ ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులతో ప్రత్యేకంగా ఓబీ కార్మికుల వేతనాల అగ్రిమెంట్ తదితర సమస్యలపైన చర్చించి ఏరియాలోని ఓబీ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తాని అన్నారు. ఏలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో 4వ వార్డు పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన రూ.10లక్షల నిధులతో నిర్మించిన సిసిరోడ్డును ఆమె ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హాయాంలో గ్రామీణ ప్రాంతాలు ఎక్కడ అభివృద్ధి చెందలేదని, కేవలం ప్రజలను మభ్యపెట్టి పాలన కొనసాగించారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పల్లెను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతామని ఆమె అన్నారు. అవినీతి లేని పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్ రఘుపతి, కోదాడ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ పీఎసిఎస్ చైర్మన్ కొత్త గురవయ్య, దామరచర్ల వీరప్రసాద్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, కొండాపూర్ల అలసకాని రవి, కొత్త బ్రహ్మయ్య, గద్దె నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషాన్ని గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఫిబ్రవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ప్రేమ, ఆప్యాయత, అనరాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వై.లక్ష్మీనరసయ్య, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, విద్యాసాగర్, చిగురుపాటి వరప్రసాద్‌రావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, గడ్డం నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్ట్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



గంజాయి సేవించడంతోపాటు విక్రయిస్తున్న ఇరువురు యువకులను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బర్మావత్ గురు చరణ్ ధరావత్ బాలకృష్ణలు చెడు వ్యసనాలకు లోనై విలాసాలకు అలవాటు పడి గంజాయి సేవించడంతోపాటు ఎక్కువ మొత్తంలో గంజాయిని కొనుగోలు చేసి పట్టణంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు గుడిబండ రోడ్డులో గల వ్యవసాయ పొలాలలో వారిరువురి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరికీ యువకులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు పట్టణ సీఐ రాము తెలిపారు.

# బాల్కన్ సుమన్ నోరు అదుపులో పెట్టుకో

*అనంతగిరి ప్రభాతవార్త:*



రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బాల్కన్ సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు ధరావత్ సైదులు ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలతో రాజకీయం చేసి పదవులు పొంది నువ్వు దేశ రక్షణ కోసం ప్రాణం అర్పించిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని ఇమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ఉద్యమ పేరుతో అధికారం చేజికించుకున్న నీ ఆదినాయకులు దాచుకున్న సొత్తుకి లెక్క చెప్పే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరం అన్నారు. ఓటమితో పిచ్చి పట్టి కారు కూతలు కూస్తున్న బాల్కన్ సుమన్ ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే మంచిదని సూచించారు. బుధవారం పార్టీ కండువకే విలువ ఇవ్వని నువ్వు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీపై అవాకులు చవాకులు వాగుతుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులపై నోరు జారితో కాంగ్రెస్ శ్రేణులు రోడ్లపై తిరగనివ్వరని హెచ్చరించారు.

# బస్సు ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ దళిత కూలీల కుటుంబాలను ఆదుకోవాలి

## -మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండల కేంద్రంలో ప్రతిక ప్రకటన ద్వారా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బుధవారం జరిగిన ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై మోతే మండల కేంద్రంలో బస్సు, ఆటో ఢీకొని కూలి పనులకు పోయే మునగాల మండలం విజయరాఘవపురం, రేపాల, గ్రామాలకు చెందిన ఐదుగురు కూలీలు మృతి చెందడంతో పాటు మరో 7గురికి గాయాలవడం బాధాకరం అని అన్నారు. ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మహాజన సోషలిస్ట్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య తదితరులు పాల్గొని ఆ కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతిని ప్రకటించారు.

# పట్టుదలతో చదివి..కొలువు సాధించి

## కృషి ఉంటే ఏదైనా సాధించ్చని నిరూపించిన యువకుడు

*మోతె,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు ఓ యువకుడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గుండు ఉపేందర్ తన తల్లిదండ్రులు మరణించినా, చదవువుపట్ల మమకారం పెంచుకొని కష్టపడి మొక్కవోని ధైర్యంతో చదివి ఇటీవల ప్రకటించిన గురుకుల కొలువు సాధించాడు. చదువుకు పేదరికం అడ్డుకాదని ,చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు.ఒకవైపు తల్లిదండ్రులులేక, మరోవైపు ఆర్థిక పరిస్థితులు బాగాలేక చదువుకుంటూ పశువుల కాపరిగా పని చేస్తూ అనేక కష్టాలను అధిగమించాడు. చిన్నతనంలోనే తన చదువును బాల కార్మికుల నిర్మూల కోసం ఏర్పాటు చేసిన ఎంవీ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించాడు.ఈ మేరకు తనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తూ చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గురుకుల ఉద్యోగం కోసం అప్లై చేసి కష్టపడి చదివాడు. దీంతో అతనికి తాజాగా ప్రకటించిన గురుకుల ఫలితాలలో ఉద్యోగం సంపాదించి పలువురికి ఆదర్శప్రాయుడయ్యాడు. దీంతో అతడిని పలువురు అభినందించారు.




# శ్రీ లక్ష్మి నరసింహస్వామివారి జాతర

## పాల్గొన్న జెడ్పీటిసి వెంకటేశ్వర్‌రెడ్డి

*నాంపల్లి,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహస్వామివారి జాతర గురువారం జరిగింది.స్వామివారి జాతరలో నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆయనతోపాటు వైస్‌ఎంపిపి పానుగంటి వెంకన్నగౌడ్, జిల్లా నాయకులు శీలం జగన్మోహన్‌రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్,ఎంపిటిసి,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాపురం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిబ్బంది సర్వే

*పెన్‌పహాడ్,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని భక్తాళ్లపురం ఉపకేంద్రం ఆవాసమైన ధర్మాపురం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైన సంఘటన గురువారం వెలుగులోకివచ్చింది.ఈ విషయంపై పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటి జర సర్వే నిర్వహించారు.డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటి సభ్యులతోపాటు చుట్టు పక్కల ఇళ్లలోవారికి,గ్రామంలో పలువురికి వైద్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు.అదేవిదంగా గ్రామంలో దోమల నివారణకు టీమోస్పేస్ స్ప్రే నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు.సర్వే నివేదికను ఆరోగ్య శాఖ సూర్యాపేట ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని,జ్వరంలాంటి వ్యాధులు వచ్చినప్పుడు వెంటనే ఆసుపత్రిలో సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్,హెచ్ఏ వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం

## ముగిసిన చీదెళ్ల జాతర హుండీ లెక్కింపు

*పెన్‌పహాడ్,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత 6 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవాలలో భాగంగా గురువారం కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి వివిధ గ్రామాలు,మండలాలనుండి భక్తులు విశేషంగా తరలి వచ్చారు.ముందుగా పురోహితులు వారణాశి భాస్కరశర్మ చేతులమీదుగా విగ్రహాలను ఆలయం నుండి భాజా బజంత్రీల మధ్య మండపానికి తరలించి నాగదేవత పల్లకిలో విగ్రహాలను ఉంచి శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు అలంకరింపజేశారు.అనంతరం ఆలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి శ్రీలత దంపతులతో పాటు మరో నలుగురు దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలతో చీదెళ్ల శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ముగిసింది.నేడు కానుకల హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ కమిటి చైర్మన్ ,సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి,మాజి సర్పంచ్ దేశగాని రాజీవ్ గాంధీ,నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి,వరికళ్ల శ్రీనివాస్, గొట్టిపర్తి గోపయ్య, కీర్తి వెంకట్రావ్,చింత రాంబాబు, జాల సైదులు,పిచ్చయ్య, నరసయ్య,వెన్న సైదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల నిర్మూల కమిటీల ఏర్పాటు

*చండూరు రూరల్,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం కొండాపురం గ్రామంలో ఎంపిటిసి చేపూరి యాదయ్య ఆధ్వర్యంలో బెల్టు షాపుల నిర్మూల కమిటీలు వేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి గిరిబాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు శూజావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు,గంట సత్యం,గాదె మధు, కొరిమి ఓంకారం,పోలు వెంకట్‌రెడ్డి, అబ్బనబోయిన లింగయ్య,సాపిడి రాములు,ఇరిగి రాజు, భూతరాజు ఆంజనేయులు,వంగరి శ్రీనివాసులు, ఓర్సు జనార్ధన్,కడారి లక్ష్మణ్,దొంతగొని శ్రీను,ఏళ్లంకి జయ, గునగంటి సత్తయ్య, కుమారస్వామి, జాల పాపయ్య,తదితరులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

### ఎంపిటిసి శ్రావణి నాగరాజుగౌడ్

*మునుగోడు,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మునుగోడు మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో గత కొద్దిరోజుల క్రితం గడ్డం యాదగిరి అనే వ్యక్తి మృతి చెందారు.వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నది.మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో పర్యటిస్తున్న సందర్భంగా విషయం స్థానిక బిజెపి నాయకులు ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఎంపిటిసి మృతుడు యాదయ్య నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.తన వంతు సహాయంగా 50కెజిల బియ్యంను ఆర్థిక చేయూతగా అందించారు. బిజెపి మోర్చా రాష్ట్ర నాయకులు నరేందర్‌గౌడ్, పెరుమాళ్ల శ్రీరామ్,మునగాల శ్రీనివాస్, ,ఆచారి, పందుల వీరేశం,పందుల నరేష్, శిరిగమల్ల హరిబాబు, మహ్మద్ సాజిద్, మునుగోటి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్‌కు ఘన సన్మానం

*మునుగోడు,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నేరటి మల్లేష్‌కు గురువారం మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బిసి కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణకు తమ సంఘం మద్దతుగా నిలవాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశవ్యాప్తంగా కుల గణ నిర్వహస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. చట్టసభలలో ఎస్సీ,ఎస్టీ,బిసిలకు తగినంత రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సాధన సమితి ఐపవర్ కమిటి సభ్యులు జీడిమడ్ల బాబు, ఐఎస్ఓ రాష్ట్ర నాయకులు పందుల రవితేజ, ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు జీడిమడ్ల సునీల్,సులేమాన్,ఎమ్మార్పిఎస్ నాయకులు దుబ్బ అనిల్, దళిత సంఘాల నాయకులుపందుల లింగస్వామి, జీడిమడ్ల సురేందర్, కురుమర్తి సందీప్,ఊరుపక్క వంశి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బాలునాయక్

*దేవరకొండ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



గ్రామాలను అన్నివిధాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మండలంలోని కట్టకొమ్ము తండాలో రూ.5లక్షల వ్యయంతో నిర్మించిన సిసిరోడ్డు, గుడిలచ్చ తండాలో రూ.5లక్షల వ్యయంతో నిర్మించే సిసిరోడ్డు,ముదిగొండలో రూ. 5క్షలతో సిసిరోడ్డు, రూ.6లక్షలతో చేపట్టిన పైపులైను పనులను జరుపుల తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను, రూ.5లక్షలతో సిసిరోడ్డు,పాత్లవత్ తండాలో రూ.5లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు, పడమటిపల్లిలో జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను, బండమీదితండాలో రూ.5లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజి ఎంపిపి జల్లా నరసింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి,దేవేందర్ నాయక్, ఎంపిడివో సుదర్శన్‌రెడ్డి, ఏఈ శంకర్,కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ,ఎంపిటిసిలు జీవన్‌రెడ్డి, పల్లె పర్వతాలు,వివిద గ్రామాల మాజి సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

### ఎస్ఐ రవీందర్

*పెద్దఅడిశర్లపల్లి,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ ప్రజలకు సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు దారులవైపు వెళ్లవద్దని,గంజాయిలాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా కావద్దని,వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించవద్దని సూచించారు.యువత సెల్ ఫోన్‌ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతుందని ,అలాంటి వారిపై చట్టం చర్యలు తీసకుంటుందని అన్నారు. గ్రామంలో సైబర్ నేరాలు జరిగితే పోలీసుల దృష్టికి తీసకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జానకి రాములు, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*కేతేపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం రాయపురం గ్రామ శివారులో గురువారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ముద్దం సారయ్య అనే వ్యక్తి తండ్రి లేట్ బక్కులు, నకిరేకల్ టౌన్‌లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడు. ఎస్ఐ శివతేజ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నల్లగొండ వార్త

## రైతాంగ పోరాటాన్ని నిర్బంధంతో ఆపాలనుకోవడం మోడీ అవివేకం

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

*కేతేపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*



రైతలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోరాటాన్ని నిర్బంధంతో అణిచివేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. గురువారం రోజున కేతేపల్లి మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు నిర్వహిస్తున్న పోరాటం చారిత్రాత్మకమైనది కేంద్ర ప్రభుత్వం తన నియంతృత్వ పోకడలతో రైతు ఉద్యమాన్ని అనిచివేయడానికి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాల్పులు జరిపి అనేక మంది రైతులు చావులకు కారణమైన మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు వ్యవసాయ కార్మికులు ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 31లక్షల భూమి ఉందని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాది మంది ఇల్లు, ఇల్లు స్థలాలు లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికి పాలకులు పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. దేశంలో ఉన్న పేదలందరికి విద్య, ఉపాధి, కల్పించాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలీ రూ.800లు ఇవ్వాలని రాష్ట్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి 15శాతం కేటాయించాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మికులు సంక్షేమానికి ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సహాయం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేతేపల్లి కొండకిందిగూడెం తుంగతుర్తి గుడివాడ బండపాలెం గ్రామాలలో జరిగినసభ్యత్వ క్యాంపెయిన్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు వెంకులు మహిళా కూలీల కన్వీనర్ దండెంపల్లి సరోజ రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, సంఘం కేతేపల్లి మండల కార్యదర్శి చౌగోని నాగయ్య,చ నాయకులు , వీరబోయిన చౌడయ్య, వంగూరి వెంకన్న, కేశవులు, అల్లి దిలీప్, ప్రభాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన కౌన్సిలర్

### హిరేకార్ రమేష్ జి

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ 5వ వార్డుకు చెందిన ఎడవల్లి సుజాత కుమార్తె వివాహం ఇటీవల జరిగినది. ఈ వివాహానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి రూ.1,00,116లు చెక్కును కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి వారికి అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి రమణ, ఆత్మకూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

## మంత్రి తుమ్మల ఆదేశాలు

**ఖమ్మం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ః** మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మలని కలిసి ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరం ఆరంభించబడినందున ఈ నిర్మాణాలు



త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నారని, కొత్త భవన నిర్మాణానికి 5ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదన్నారు. మెడికల్ కళాశాల భవనం వసతి గృహం, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని, సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మంని సంప్రదించి, భవిష్యత్ అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ బోధన నిర్మాణాలు, వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యంను బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని, రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలుగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థని ఆదేశించారు.

# కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## రిట్ ఫిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలి... అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు



**ఖమ్మం,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ః** కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో పెండింగ్ కోర్టు కేసులపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిద శాఖలకు సంబందించి టైం బాండ్ కేసులు, డైరెక్షన్స్, దిక్కార, రిట్ పిటిషన్స్ ఉన్నట్లు ఆయన తెలిపారు. రిట్ పిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. టైం బాండ్ కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డైరెక్షన్ మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల పరిష్కారంపై వారం వారం సమీక్ష చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీవో హరికిషన్, డీఈవో సోమశేఖరశర్మ, మత్స్యశాఖ ఏడి ఆంజనేయస్వామి, నగరపాలక సంస్ద సమాయ కమీషనర్ సంపత్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# శభాష్ రఘురాం...!





## -బాలోత్సవంలో భద్రాద్రి ప్రతిభ -సంగీత వాయిద్యంతో మంత్రముగ్ధులను చేసిన బట్టు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి కళారంగం ముఖచిత్రంలో భద్రాద్రి పేరును చర్చించుకునేలా ఈ ప్రాంత కళాకారులు చేస్తున్న కృషికి తార్కాణంగా రాష్ట్ర స్థాయి బాలోత్సవ కార్యక్రమాల్లో భద్రాద్రి కళాకారులు చూపించిన ప్రతిభా పాఠవాలు మరోసారి నిదర్శనంగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలోత్సవ కార్యక్రమానికి వేదికగా నిలిచిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మూడు రోజుల పాటు సాగిన సాంస్కృతిక కార్యక్రమాల పోటీలో భద్రాద్రి విద్యార్థులు తమ ప్రతిభను నిరూ పించుకు న్నారు. భద్రా చలంకు చెందిన క్రాంతి



విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న బట్టు రఘురాం కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర స్థాయి సంగీత వాయిధ్య పోటీలలో సీనియర్స్ విభాగం నుండి ప్రథమ స్థానంలో నిలిచి పలువురు మన్ననలను పొందారు. భద్రాచలంకే చెందిన శృతిలయ సంగీత అకాడమిలో పియానో శిక్షణ పొందు తున్న రఘురాం అకాడమీ నిర్వహకులు ఏలియా సహాయ సహకారాలు సూచనల మేరకు ఆ విభాగంలో తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ వస్తున్నారు. అందులో భాగం గానే ఈ నెల 26 నుండి ప్రారం భం అయ్యి మూడు రోజులు పాటు జరిగిన బాలోత్స వంలో ఆ అకాడమీ నుంచి పాల్గొన్న పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను, ప్రోత్సా హక బహుమతులను కైవసం చేసుకున్నారు. సంగీత వాయిద్యా విభాగంలో పలువురు పాల్గొ నగా సీనియర్ విభాగం నుండి బట్టు రఘురాం మొదటి స్థానంలో నిలిచారు. రఘురాం ప్రతిభను అకాడమీ నిర్వహకులు ఏలియా, పాఠశాల ఉపాధ్యాయ బృందం కొనియాడుతూ ప్రశంసలు కురిపించారు.



# ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

## -మేయర్‌ను కోరిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మిత్రుల బృందం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజని విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్ రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల ప్రెస్ క్లబ్‌కు వచ్చే బాధితులకు, ఐఎంఏ హాలుకు వచ్చే అతిధులకు, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల మామిళ్ళగూడెం స్కూల్‌లో పబ్లిక్ పరీక్షలు రాసే అభ్యర్థులకు సులువుగా అడ్రస్ తెలిసేందుకు సూచిక బోర్డులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయని మేయర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనికి ఆమె వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# నీరజ ఈవీ మోటార్స్ ప్రారంభోత్సవంగా పాల్గొని ప్రారంభించిన మేయర్ నీరజ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల మామిళ్లగూడెం పోస్టల్ కాలనీ నందు రమణ మూర్తి, హరగోపాల్‌లచే నూతనంగా ఏర్పాటు చేసిన నీరజ ఈవీ మోటార్స్ ప్రారంభోత్సవ ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బ్రహ్మంలు పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆళ్ల సురేష్‌బాబు, ఎం.వి.నవీన్, సాహూ, కె.పి.హర్ష తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల్లో సవరణలు ఉంటే సరిచేసుకోండి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రతి సోమవారం, గురువారం మీ ఆస్తి పనులు హెచ్చుతగ్గులు ఉన్న కులాయి నల్ల(వాటర్ టాక్స్) పేరు మార్పులు చేర్పులు గాని ఉన్న యెడల రివిజన్ పిటిషన్, డోర్ నెంబర్ కరెక్షన్ వంటి వాటిని దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ దరఖాస్తులని వారం రోజుల్లో పరిష్కరించబడతాయని కమీషనర్ తెలియజేశారు. అదేవిధంగా 2022-2023 వరకు బకాయి ఉన్న ఆస్తి పన్నుపై విధించిన మొత్తం వడ్డీపై 90శాతం మాఫీ చేయబడిందని, ఈ సదవకాశాన్ని ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరూ వినియోగించుకోగలరని అన్నారు.

## విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

*ఇనుగుర్తి,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఒద్దిరాజు ట్రస్టు



ఆధ్వర్యంలో విద్యార్ధులకు విద్యార్ధులకు వైద్య పరిక్షలు నిర్వహించడంతోపాటు ఎచ్ఎం రూపారాణి అధ్యక్షతన సైకాలజీ రిటైర్డు ఉ యులు దామోదర్‌రావుచే మోటివేషన్ తరగతులను నిర్విహించారు. అనంతరం ట్రస్టు పౌండర్ ఒద్దిరాజు సుభాష్ చందర్ వాటర్ బాటిల్స్ అందచేసిన అనంతరం మాట్లాడుతూ..... ఉపాద్యాయులు భోదిస్తున్న విషయాంశాలను శ్రద్ధగా వింటూ పరీక్షల్లో అనుకున్న లక్ష్యాలతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఇనుగుర్తికి తెలంగాణేలోనే మొదటగా తెలుగు దినపత్రికను స్ధాపించి 7సంవత్సరాలు ఏకదాటిగా నడిపిన చరిత్ర ఉందన్నారు. ఇప్పటివరకు ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి కృషిచేశామని, ప్రస్తుతం విద్యపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై విద్య పరంగా అన్ని విదాలుగా ట్రస్టు ఆందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పద్మ, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పిఎచ్‌సి డాక్టర్ సురేష్, ఒద్దిరాజు మన మ్రదరావు, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, పిఈటి రాజేందర్, పంజాల సోమనర్సయ్య అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు హైస్కూల్‌లో స్వయంపాలన దినోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



గూడూరు జెడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులగా అవతారం ఎత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు భోధించి న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్నారు. హెచ్ఎంగా, డిఇఓగా పదవ తరగతికి చెందిన ఎం ప్రశాంత్, జి రేవంత్‌లు వ్యవహరించగా మరో 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులగా తమ పాత్రలు పోషించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తరగతి గదుల్లో పొందిన అనుభవాన్ని, అనుభూతిని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల హెచ్ఎం చీర భిక్షపతి ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బాల కుమారస్వామి జాతరకు

### రావాలని మంత్రి సీతక్కకు ఆహ్వానం



ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఆదివాసీలు జరుపుకునే చిన్న చిన్న జాతరల్లో ఒకటైన బాలగోముడు అలియాస్ బాల కుమారస్వామి జాతరను మార్చి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నందున డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పూజారుల సంఘం సభ్యులు కొట్టెం సారయ్య, కొట్టెం రాజులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ములుగు జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక ఇచ్చారు. జాతర సందర్భంగా మొదటి సారిగా గుడికి సంబంధించిన అలంకరణ, పెయింటింగ్, రిపేర్స్ మరియు సర్వాపూర్ నుండి వయా జగ్గన్నగూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే జగ్గన్నగూడెం గ్రామంలో కూడా త్వరలో నిర్వహించబోయే శ్రీ సమ్మక్క పండుగకు ఆర్థిక సహాయం చేయాలని మంత్రి కోరగా ఆమె సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేయడం జరిగింది.

## 398 టీచర్లకు పెన్షన్ బెనిఫిట్స్ అందజేయాలి

### మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన పెన్షనర్స్

*ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :*



ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చినట్లుగానే రూ. 398 వేతనంపై పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు న్యాయం చేయాలని తెలంగాణ 398 స్పెషల్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ అసోయియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు జగన్నాథం ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్కకు గురువారం వినతి పత్రం ఇచ్చి కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం రూ. 398 వేతనంపై స్పెషల్ టీచర్లుగా, ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం నియమించింది కానీ పోస్టులు లేని కారణంగా కొందరు మాత్రమే సుమారు 6 సంవత్సరాలకు పైగా పనిచేసి నష్టపోయారని వారు తెలిపారు.

## ధర్మారెడ్డి అసత్య ప్రచారలు మనుకోండి

*ఆత్మకూరు,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

పరకాల మాజి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టిపై అత్యాప్రచారులు మనుకోవాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షడు కామలపూరం రమేష అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి. రమేష్ మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరలో ఉద్దేశపూర్వంగానె బిఆర్ఎస్ నాయకులు గొడువ సృష్టించారని రమేష్ అరోపించారు. గొడువ కారకుల పై పోలీసులు చర్యలు తీసుకుంటే ధర్నా చేస్తామని ధర్మారెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నాయకులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోట్టించారని చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్యప్రచారలు చేయడం మానుకోవాలన్నారు. గతంలోనే బిఆర్ఎస్ పార్టి నాయకుల పైఅనేక కేసులు నమోదై వున్నాయని రమేష్ అరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిరం సుధాకర్‌రెడ్డి, కుమారసా్వమి, వాసు, మాహిపాల్‌రెడ్డి, నాగెల్లి సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి గేటును ఢీ కొట్టిన ద్విచక్రవాహనం

### అక్కడికి అక్కడే వ్యక్తి మృతి

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ రోడ్డు ముందు ఉన్నటువంటి గేటును ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో అదుపు తప్పి గేటును ఢీ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి వెంకటేశ్వర్లు (49) తన ద్విచక్రవాహనంపై చిన్నబోయినపల్లి వైపు వెళ్తుండగా ఐటిడిఏ ముందుగల మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి సమీపంలోనే ఉన్న పోలీస్ స్టేషన్ ముందు రోడ్డునందు ఏర్పాటు చేసిన భారీ గేటును అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం బలంగా ఢీ కొట్టడంతో అతను అ క్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మృతదేహాన్ని పోస్టు మర్టం నిమత్తం సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి

*నడికూడ,ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడకూడ మండలం రాయపర్తి గ్రామంలో గ్రామానికి చెందిన మార్క ఉమేష్ అనే గీతాకార్మికుడు తాడిచెట్టుపై నుండి పడి తీవ్రగాయాలు కాగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. వృత్తిలో భాగంగా మంగళవారం రోజున తాడిచెట్టు ఎక్కగా మోకు జారడంతో కింద పడిపోయాడు. తోటి గీతాకార్మికులు వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. 30 సంవత్సరాలుగా గీతా వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఉమేష్ మరణించడం అతని కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన ట్లయిందని రాయపర్తి గౌడ సంఘం అద్యక్షులు మార్క తిరుపతి బాదను వ్యక్తం చేశారు. ఉమేష్ కుటుంబానికి



ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందాలని ఈ సందర్భంగా కోరారు.

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రేస్ నాయకులు

*వెంకటాపూర్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :*

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)ను వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లె గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు మూడెడ్ల రాజేందర్, మండల బిసి మహిళ అధ్యక్షురాలు ఇజిగిరి మమత, ములుగు జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకులు బోడ రాములు ములుగు క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## ద్వితీయ సంవత్సర పరీక్షలకు ఐదుగురు గైర్హాజర్

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 188 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరిండెంట్ సుమన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం మొదటి రోజు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది

# ఘనంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

*గోగువారిగూడెం(మిర్యాలగూడరూరల్) ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

ఈనెల 27 నుండి 29 వరకు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో ప్రతిష్ట నాపానచార్య బ్రహ్మశ్రీణ తాటిపాముల నరసింహమూర్తి, పులభట్ల శివరామశర్మల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న జీవ ధ్వజప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండప దేవత పూజలు, ప్రాతరౌపాషణ, హోమాది కార్యక్రమాలు, గర్త, రత్న, ధాతు బీజన్యాసములతో పాటు యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహాలంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు జలాధివాసం, ధాన్యాధికారం నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఉంచి నవధాన్యాలతో జీవధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సతీమణి మాధవి, తనయుడు బత్తుల సాయి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, సారె డ్డి శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలయకమిటి సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం..జీవధ్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకొని గత మూడు రోజులుగా బంధుమిత్రుల, అ ఊరి అడపడుచుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయబద్దంగా, వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య అత్యంత భక్తి శ్రద్దలతో పుణ్య దంపతులు యజ్ఞ యాగాదులు నిర్వహించారు. హోమాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సుమారు 7వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.







# విధి నిర్వహణలో నిబద్దతతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

## -మిర్యాలగూడ ఎంపిపి సరళహన్మంతరెడ్డి

*మిర్యాలగూడ రూరల్, పిబ్రవరి 29 ప్రభాతవార్త*

విధి నిర్వహణలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ నిబద్దతతో వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ నూకల ఎంపిపి సరళహన్మంతరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఇటీవల రంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలానికి బదిలీపై వెళ్లిన పూర్వ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి అత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత్వాన్ని పాటించి అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించడమే అధికారుల లక్ష్యమని, అందులో జ్యోతిలక్ష్మి ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం సన్మానగ్రహీత జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అందరి సహకారంతో మండలాన్ని అభివృద్దిపథకంలో నడిపించడంలో సహకరించిన వారందరికి ప్రత్యేక ధన్యావాదులు తెలిపారు. అనంతరం ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని, నూతన ఎంపిడిఓగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శేషగిరిశర్మలను సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహాజమని, తాము పనిచేసిన కాలంలో ఎందరికో సహాయం చేశామని, అందులో కలిగే సంతృప్తి మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఓ కళావతి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# రివర్‌అసుపత్రి యాజమాన్యం వేధింపులకు గురిచేస్తోంది

## -అసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించడమే పాపమా

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రివర్ అసుపత్రిల్లో జరుగుతున్న అక్రమ వైద్య విధానంపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటి డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసిన నేపధ్యంలో రివర్ అసుపత్రి యాజమాన్యంపై తనకు న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపించి వేధింపులకు గురి చేస్తున్నారని దళితనేత వస్కుల మట్టయ్య అన్నారు. ఈ విషయమై గురువారం స్థానిక రివర్ అసుపత్రికి ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. గుండె అపరేషన్లల్లో స్టంట్లు వేయకుండానే వేసినట్లు రోగుల నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నట్లు తమ దృష్టికి రాగా ఇదే విషయాన్ని వైద్యాధికారులకు తెలియజేశామన్నారు. ఈ విషయమై రివర్ అసుపత్రి తమ తప్పులను సరిచేసుకోవాల్సి న పరిస్థితుల్లో తిరిగి తన లీగల్ నోటీసులు పంపించడం సరైంది కాదన్నారు. అసుపత్రిల్లో జరిగే అక్రమాలను ప్రశ్నించడమే పాపమైందన్నారు. రివర్ అసుపత్రి సహా ఇతర అసుపత్రుల వైద్యంపై స్థానిక ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో రాష్ట్రప్రభుత్వ వైద్యశాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి తెలుసుకుంటే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయన్నారు. ప్రజలందరి మద్దతుతో అస ుపత్రులపై పోరాటం చేస్తామన్నారు. రివర్ అసుపత్రి బెదిరింపులపై మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయన వెంట పోతుగంటి కాశీ, కిరణ్, భరత్‌లున్నారు.




## మిర్యాలగూడ వార్త

# టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*



విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన అల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్(ఎఐఎఫ్‌బి)పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం అల్ ఇండియా స్టూడెంట్స్ అధ్వర్యంలో స్థానిక గ్రంధాలయంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం డిఎస్‌పి రాజశేఖర్‌రాజు జిల్లా ఇంచార్జి వరంగి రాముతో కలిసి ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక పరీక్షల పట్ల భయం వీడేలా టాలెంట్ టెస్ట్‌లను నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దు ప్రవీణ్, మారోజు వినయ్, మురళీ, పద్మ, ఎండి జలీల్, రామాచారి, మురళి, సురేష్, నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ, చైతన్య, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అందించలేని సంక్షేమ పథకాలను బిజెపి అమలు చేసింది

## -బిఅర్ఎస్ పదేళ్ల కుటంబపాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదు

## -మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ సుధీర్ఘకాలం పాలన చేసిన అందించలేని అనేక సంక్షేమ పథకాలను బిజెపి తన ప్రభుత్వంలో వర్తింప చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి బిజెపి సంకల్పయాత్ర చేరుకుంది. స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ కార్నరల్ సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన బిఅర్ఎస్ పార్టీ పదేళ్లకాలంలో ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి కృష్ణాజలాల సమానవాట దక్కేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపి స్థానాన్ని బిజెపి గెలుచ్చుకుంటుందన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్, బిఅర్ఎస్ ఎంపి అభ్యర్థులను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నూకల నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డి, మదన్‌మోహన్, సరిత, ఎడ్ల రమేష్, సత్యప్రసాద్, నియోజకవర్గ ఇంచార్జి రతన్‌సింగ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పులి విద్యాసాగర్, నాయకులు సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అనుమానంతో స్తంభానికి కట్టేసిన గ్రామస్తులు

*రాజాపేట ప్రభాతవార్త:*

పిల్లల్ని ఎత్తుకెళ్లే వ్యక్తులుగా అనుమానించిన బంధువుల గ్రామస్తులు స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. గురువారం ఓ కంపెనీ సెల్ టవర్ కెపాసిటీ పెంచేందుకు సంబంధిత అధికారుల ఆదేశాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి వచ్చారు. అదే సమయంలో ఇద్దరు చిన్నారులు భయపడి పిల్లల్ని ఎత్తుకెళ్లే వ్యక్తులుగా అభిప్రాయపడి ఇంట్లోకి వెళ్లి పలువురికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో సదరు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పిల్లల్ని ఎత్తుకెళ్లే వారిగా భావించి వారి వెంట ఉన్న బ్యాగులను సోదా చేశారు. బ్యాగులో సెంటు వెదజల్లే స్ప్రే బాటిల్ ఉండడంతో అనుమానంతో కరెంటు స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. తాము దొంగలం కాదని, ఉన్న విషయాన్ని చెప్డంతో సంబంధిత వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి పూర్తి వివరాలు ఆధారాలు చూపించి ఇద్దరు వ్యక్తులను వెంట తీసుకెళ్లారు. దీంతో



విషయం సమాస్తం అయింది. సోషల్ మీడియా ద్వారా ఇరుగుపొరుగు ప్రాంతంలో పిల్లల్ని ఎత్తుకెళ్లే వారు చోరీలకు పాల్పడేవారు సంచరిస్తున్నారనే అనుమానంతో గ్రామస్తులు ఈ విధంగా స్పందించారు.

# నర్సరీల నిర్వాహణలో నిర్లక్ష్యం తగదు...

## -జర్మనేషన్ వంద శాతం ఉండాలి
## -గ్రీన్ నెట్ నీడలు ఏర్పాటు చేయాలి
## -ఎంపీడివో ఎల్.చంద్రమౌళి

*పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త:*



మండలంలోని 31 గ్రామపంచాయతీయలో తెలంగాణ హరితవారం కోసం ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని ఎంపీడివో ఎల్.చంద్రమౌళి అన్నారు,గురువారం నాడు మండలంలో నెమలిపురం,మాదాపురం,కోదండపురం,దుగ్యాల,మేడారం,తిరుమలగిరి గ్రామపంచాయతీలను ఎపివో శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు ముదురుతున్నందున ఎప్పటికప్పుడు నీటి తడులు ఇవ్వాలని ఆదేశించారు,నర్సరీల్లో మొక్కల జర్మనేషన్ 100 శాతం కన్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,నర్సరీ బెడ్ల మధ్య గడ్డి మొలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,వేసవి ఎండల నుండి మొక్కలను కాపాడుకోవడం కోసం గ్రీన్ నెట్ నీడలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను,ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు,కూలీలకు పని కల్పించడంలో నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబందించిన వారిపై తగ్గు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల విషయంలో బిఆర్ఎస్ సర్కార్ భారీ అవినీతి

## కాంగ్రెస్ నాయకుడు బాలయ్య ఆరోపణ

*మర్రిగూడ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

గత పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ ప్రాజెక్టుల్లో భారీ అవినీతి పాల్పడ్డారని మర్రిగూడ మాజి ఎంపిటిసి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటంపేట బాలయ్య ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కెసిఆర్ ,కెటిఆర్ వారి అవినీతి బయటపడుతుందనే భయంతో కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని,పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ సర్కార్ భారీ అవినీతికి పాల్పడిందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో ఇంత అవినీతి గతంలో ఎన్నడూ లేదని దుయ్యబట్టారు.అవినీతితో స్వాహా చేసిన ప్రజల సొమ్ము బయట పెట్టేదాక సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టేదిలేదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు చెక్కు చెదరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మెండు



దీపికరెడ్డి,జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి,మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సిరిపంగి శ్రీనివాస్,పగిళ్ల గిరి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*

విద్యార్థులు పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలోని ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం పిఆర్ఆర్ ఫౌండేషన్ సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను వారు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గత మూడేళ్ళ నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు విద్యార్థులు తమ చదువులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ కూడా అధ్యయనం చేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిళ్ళకు లోను కాకుండా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామ శాఖ కార్యదర్శి కేతేరాజు అంజయ్య, సీనియర్ నాయకులు, జిల్లా లక్ష్మయ్య, సీమ అంజయ్య, వెంకటేషం, రత్నం లింగస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కఠోర దీక్షతో మూడు కొలువలు సాధించిన వనిత

*గుండాల ప్రభాతవార్త:*



కఠోర దీక్ష నడుమ రాత్రి పగళ్లు చదివిన ఓ నిరుద్యోగురాలు లక్ష్యసాధనను చేదించి ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచిన సంఘటన మండలంలోని అంబాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని అంబాల గ్రామానికి చెందిన భీమిడి వనిత అనే నిరుద్యోగురాలు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకవైపు కుటుంబ పోషణను భుజాల మీద వేసుకొని, మరోవైపు అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్యంతో ముందుకు కదిలారు. కుటుంబ జీవనాధారం నిమిత్తం ప్రైవేటు పాఠశాలలో విద్యాబోధన చేస్తూనే ఉద్యోగ సాధనకు దృష్టి సారించారు. ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఫలితాల్లో పిజిటీ, టీజీటీ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉద్యోగాలను పదులపరుచుకున్నారు. గురువారం వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో భీముడి వనిత 11వ ర్యాకు సాధించి శభాష్ అనిపించుకున్నారు. సుమారు 17 ఏళ్ల క్రితమే వివాహం జరిగినప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనే తపనతో రాత్రి, పగళ్ళు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవడం అభినందనీయమని స్థానికులు వనితను అభినందించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన వనిత ఉన్నత విద్యను అభ్యర్థిస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో నిరంతరం తపనతో ముందుకు కదిలారు.

# సోమప్ప ఆలయానికి వెండితొడుగు బహుకరణ

*నేరేడుచర్ల టౌన్ ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలోని సోమేశ్వరస్వామికి 80వేల రూపాలయల విలువగల వెండి తొడుగును గురువారం భక్తులు బహుకరించారు. మిర్యాలగూడకు చెందిన కట్టా సోమిరెడ్డి శాంతకుమారి దంపతులు 50వేల రూపాయలు, సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటి మాజి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు 30వేల రూపాయలు వెచ్చించి వెండితొడుగును, ఇత్తడి జ్యోతిర్లింగాలకు తాపరం చేయించి ఆలయ కమటికి అందచేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, పెద్దపంగు ప్రవీణ్, లక్ష్మయ్య, సోములు, సైదులు, రహీం, సత్తార్, కృష్ణారావు, సంజీవరెడ్డి, భుజంగరావు,అజయ్, వెంకటేశ్వర్లు, గోవర్ధన్,రవి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుపై రైడ్

## ...మద్యం బాటిళ్లు స్వాదీనం

*మర్రిగూడ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని వట్టి పల్లి గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామంలో తుప్పరి యాదయ్య కిరాణంషాపు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా,తనిఖి చేయడంతో అతనివద్ద మద్యం బాటిళ్లు లభ్యం అయినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.

# చింతబండ పాఠశాలకు వంట సామాగ్రి బహుకరణ

నేరేడుచర్ల టౌన్ ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాలకు లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త గుండా సత్యనారాయణ 5వేల విలువగల వంట సామాగ్రిని విరాళంగా ఇవ్వగా గురువారం అందచేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలకు వంటసామాగ్రిని ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం దాత గుండా సత్యనారాయణను లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్ట మధు, ప్రసాద్, లయిన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి,



సభ్యులు విశ్వనాథం, సైదులు, ఉపాధ్యాయులు రమణ, జోత్స్న పాల్గొన్నారు.

## స్టాపర్లను బహుకరించిన శ్రీవాణి స్కూల్ యాజమాన్యం

నేరేడుచర్ల టౌన్ ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించడం కోసం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల అధినేత కొణతం సీతారాంరెడ్డి 20వేల రూపాయల విలువగల రెండు స్టాపర్లను గురువారం ఎస్ఐ రవీందర్‌నాయక్‌కు అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు పట్టణంలోని మిర్యాలగూడ కోదాడు రహదారిపై వాహనాల వేగం విపరీతంగా పెరిగిందని వాటిని నియంత్రించడం కోసం స్టాపర్లు కావాలని అడిగిన వెంటనే స్పందించి అందచేసిన శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డికి




కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు సహకరించి వారి పేరుపై స్టాపర్లు చేయించి అందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలి

నేరేడుచర్ల టౌన్ ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి కోరారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డులో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వ్యవస్థల తలరాతలను మార్చే ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని చట్టాలను గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యం



పరిరక్షించబడుతుందన్నారు. కార్యక్రమంలో 2వ వార్డు రణపంగు నాగయ్య, మునిసిపాలిటి సిబ్బంది, సెప్మా సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కాశీ శివలింగం, శ్రీ నాగేంద్ర స్వామి, శ్రీ నంది, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం మంప పూజలు, మూలమూర్తికి పంచామృత అభిషేకాలు, యంత్ర పూజా, రుద్ర హోమాలు, మమా పూర్ణాహుతి, శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామివారికి కళ్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు బాల బ్రహ్మానంద శర్మ, కోట నాగరాజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అబ్బగోని రమేష్ గౌడ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మారెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్‌లు కేసాని వేణుగోపాల్ రెడ్డి కవిత, పబ్బు సాయిసందీప్, అత్తయ్య గౌడ్, యాదగిరి నారాయణ రెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, పరమేష్, కర్నే ప్రసాద్, సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ మోహన్‌రావు వర్ధంతి

నేరేడుచర్ల ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)




సిపిఎం నాయకులు దివంగత పాత్రికేయులు పారేపల్లి మోహన్‌రావు నాల్గవ వర్ధంతి గురువారం స్థానిక అరిబండి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నీలా రాంమూర్తి, ఎడ్ల సైదులు, రుద్రమ్మ, మీనయ్య, హఫీజ్, సంపత్, సైదులు, శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### రమావత్ రవిందర్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి29,(ప్రభాతవార్త):



మండలంలోని కేశనేనిపల్లి గ్రామపంచాయతీ చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమావత్ రవి తల్లి రమావత్ దేవి మృతి చాలా బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,గురువారం నాడు మండలంలోని కేశనేనిపల్లి గ్రామంలోని రమావత్ దేవి మృతదేహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగఢ సానుభుతి తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్,శీలం శేఖర్‌రెడ్డి,వడ్డపల్లి చంద్రారెడ్డి,ఎర్ర యాదగిరి,సూదాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఇంటర్ పరక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

ఇంటర్మీడియేట్ పరీక్షలు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు చిన్ననారాయణపురంలోని టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ లో కట్టుదిట్టంగా జరుగుతున్నాయి.గురువారం ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరక్షలకు గాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షలో మొత్తం 126 మంది విద్యార్థులకు గాను 123 మంది పరీక్షకు హాజరయ్యారు.టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ లో 147 మంది విద్యార్థులకు గాను 144 మంది హాజరయ్యారని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి - ఎమ్మార్వో

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

మండలంలోని రేషన్ డీలర్లందరూ ఒకటో తేదీకసపంపిణీ మొదలు పెట్టి 15వ తేదీ వరకు క్లోజింగ్ చేయాలని నార్కట్‌పల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్ రావు అన్నారు.గురువారం మండల తహశిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన డీలర్లతో మాట్లాడుతూ ఈకేవైసీపై అవగాహన కల్పించి మాట్లాడారు.డీలర్లందరూ సమయపాలన పాటించాలని, తప్పకుండా ప్రతి రోజు రూషన్ దుకాణాన్ని తెరిచి ఉంచి కార్డుదారులకు సరుకులు అందుబాటులో ఉంచాలని అన్నారు.బినామీ డీలర్ల షాపులు నడపకూడదని , అసలైన డీలర్లే దుకాణాలను నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, సీనియర్ అసిస్టెంట్ విజయ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అన్ని రూట్లలో సమయానికి బస్సులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త)

ఇంటర్ మీడియేట్ పరీక్షలు ఉన్నందు వలన పరీక్షలు వ్రాసే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అన్ని రూట్‌లలో బస్సులు సమయానికి నడిచే విధంగా ప్రణాళిక చేశామని, ఆయా రూట్లలో వెళ్ళే బస్సుల సమాచారం తెలియజేయడానికి అన్ని బస్‌స్టేషన్‌లలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బంజారా భవన స్థలం ఇప్పిచ్చేందుకు కృషి చేస్తా

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:

నల్గొండ పట్టణంలో బంజారా భవనానికి స్థలం ఇప్పిచ్చేందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్తానని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సంతు సేవాలాల్ 285 జయంతి వేడుకలను గడియారం సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ దిశను చూపి, హిందువ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. సంతు సేవాలాల్ చూపిన మార్గంలో నేటి యువత పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాములు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆంగోత్ భగవాన్ నాయక్, ఏఐఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్, జిల్లా అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ నాయక్, ఆర్.శంకర్ నాయక్, ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఆర్.జగన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ..పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి

నూతనకల్,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల వ్యవసాయ పరపతి సంఘం ద్వారా అతితక్కువ వడ్డీ రేటుతో లభించే స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కోరారు.గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ సంఘానికి నాబార్డు ద్వానా 15 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, వీటిని వ్యవసాయ స్వల్పకాలిక రుణాలు ఇచ్చేందుకు సంఘంలోని కార్యవర్గ సభ్యులచే తీర్మాణం చేయడమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమ్మెట వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు కాసోజు మదనాచారి,తొట్ల లక్ష్మయ్య,ఏలేటి నారాయణరెడ్డి,



మాతంగి వెంకన్న, గాదుదుల లింగయ్య, సంజీవరెడ్డి, మల్లయ్య కార్యాలయ సిబ్బంది యాస రజిత, గణేష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# వన నర్సరీల నిర్వహణలో అలసత్వం వహించవద్దు

త్రిపురారం,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



తెలంగాణకు హరితాహారంలో భాగంగా అవసరమైన మొక్కలను అందించేందుకుగాను ఏర్పాటు చేసిన వన నర్సరీల నిర్వహణలో అలసత్వం వహించవద్దని ఇన్చార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అన్నారు. గురువారం మండలంలోని దుగ్గేపల్లి, కంపాలపల్లి,క ామారె డ్డిగూడెం ,కొణతాలపల్లి, కంపసాగర్,బృందావనపురం గ్రామాలలో ఉపాధిహామి పథకంలో నిర్వహిస్తున్న వన నర్సరీలను ఏపివో శ్యామలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ మొక్కలకు షెడ్‌నెట్ లేకపోవడం,అవసరమైన నీరు అందకపోవడం తదితర అంశాలను గమనించి పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు చేశారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం తగదని,విత్తనాల ఎంపికనుండి మొక్కల పంపిణి వరకు క్షేత్రస్థాయి సిబ్బందిదే బాధ్యత అన్నారు.దుగ్గేపల్లిలో జరుగుతున్న ఉపాధిహామి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వామా పిడి నాగిరెడ్డి సూచన మేరకు ప్రస్తుతం వ్యవసాయ పనులు లేనందున ప్రతి గ్రామ పంచాయతీలో 100మందికి తగ్గకుండా ఉపాధిపనులు కల్పించాలని,పనులు జరిగే ప్రదేశాలలో సిబ్బంది పర్యవేక్షించాలన్నారు.మండలంలోని 668మంది ఉపాధి కూలీలకు బ్యాంక్ ఎకౌంట్‌కు ఆధార్ లింకు లేనందున త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు లేకుండా పంచాయతీ ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు సమన్వయంతో అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మిషన్ భగీరథ తాగునీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో పైపుల లీకేజిలను,నీటి వృధాను అరికట్టడంతోపాటు అవసరమైన గేట్‌వాల్స్ ఏర్పాటు చేసి అత్యవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని అన్నారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శులు మాతంగి ప్రసాద్, మందడి సతీష్‌రెడ్డి, మదన్మోహన్, ఆవుల మమత, జ్యోతిలతో పాటు క్షేత్ర సహాయకులు,ఉపాధిహామి సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# మొసలి తరలింపు

త్రిపురారం,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఊర చెరువును ఆనుకొని ఉన్న దేవుని మన్యంలో గురువారం మొసలి ప్రత్యక్షమయ్యింది.నాగయ్య అనే రైతు తమ పొలంలో మొసలి ఉన్నదన్న సమాచారం స్థానికులకు,పోలీసలుకు,అటవీశాఖ అధికారులకు అందించారు.ఈ మేరకు అటవీ రేంజ్ అధికారి ఆనంద్‌రెడ్డి,సెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్‌ల ఆధ్వర్యంలోని అటవీశాఖ అధికారులు బేస్ క్యాంప్ సిబ్బంది సహకారంతో మొసలిని పట్టుకొని సాగర్ జలాశయానికి తరలించినట్లు తెలిపారు. గతంలో వచ్చిన వర్షాలకు మొసలి ఇక్కడికి చేరుకుందని స్థానికులు తెలిపారు. వారి వెంట బీట్ ఆఫీసర్లు గిరిబాబు, ప్రవీణ్‌రెడ్డి, స్వామి,ఆజం తదితరులు ఉన్నారు.

# ఇంటర్‌లో 13మంది గైర్హాజరు

త్రిపురారం,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో తెలుగు/సంస్కృతం పరీక్షలకు 13మంది గైర్హాజరు అయినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ కస్టోడియన్ అధికారి అజ్మీర రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 301మంది విద్యార్థులకు గాను 288మంది హాజరు అయినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డిపార్ట్‌మెంటల్ అధికారి బాలు నాయక్ ఉన్నారు.

# శివాలయం నిర్మాణం భూమి పూజ

## ..పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నేరేడుగొమ్ము మండలంలో పెద్ద మునిగాల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం భూమి పూజా కార్యక్రమం గురువారం నిర్వహించారు.కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శివుని అనుగ్రహం పొందాలని అన్నారు.దైవ చింతనలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కేతవత్ బాలు, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,కేతావత్ రవీందర్, ఆరేకంటి రాములు, పల్స వెంకటయ్య,వడత్యా బాలు,మాజి సర్పంచ్ పంబల అంజయ్య,కుంభం నరేష్‌గౌడ్, శ్రీపతి అంజయ్య, కేతవత్ చెన్న,జగన్,ఎలుక రాములు,కుంభం అంకలు,యుగందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

## ..మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజి శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మోతె మండలం హుస్సేన్ బాద్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు, ఎంపిటిసి ఉషా సంజీవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, దేవుల లచ్చయ్య, లింగయ్య, బైరపంగు సుధాకర్,అల్దాస్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మోతె,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని బుర్కచెర్ల గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర మాజి డిజిపి,టిఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,గ్రామ ప్రజలు,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ..వైద్యాధికారి అశ్వితరెడ్డి

నూతనకల్,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మార్చి 3వ తారీఖున నిర్వ హించే పల్స్ పోలియో కా ర్యక్రమాన్ని విజయవంతం చ ేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర అశ్విత ెరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమా వేశంలో పాల్గొని మా ట్లాడుతూ మూడవ తారీఖున నిర్వ హించే పల్‌స పోలియో కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ ంవంతం చ . పల్స్ పోలి యో చుక్కలను విని యో గించి చిన్న పిల్లలను పోలియో గ్రస్తులు కాకుండా కాపాడే బాధ్యత మనందరిపైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తారమ్మ,చిన్ని, మాణిక్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

*రాజాపేట ప్రభాతవార్త:*
రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా సి.వి.రామణ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా జంతు సంక్షేమంపై వ్యాసరచన పోటీ, సైన్స్ టాలెంట్ టెస్ట్, క్విజ్ కాంపిటీషన్, సి.వి.రామన్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీ, సైన్స్ చిత్రాలతో రంగోలి పోటీ, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం అనే అంశంపై సైన్స్ డ్రామా, మోనో యాక్షన్, సైన్స్ పాటల పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు సైన్స్ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు, దుడక జానయ్య, బాశెట్టి విష్ణు, యారాల



నిరంజనిల సౌజన్యంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిందం మహేష్, పెద్దాపురం రాధిక, జక్కుల ప్రభాకర్, కరుణకుమారి, పత్తిపాక శ్రీనివాస్, బి.నరేందర్, కందాడ రోహిణి, పెద్ది రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కైలాసపురం కాచారంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నాగుల పంచమి, బోనాల పండుగ, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం, శ్రీ గౌరీ రేణుక వాసవి మాతలకు లక్ష పుష్పార్చన కార్యక్రమాలను ఆలయ వార్షికోత్సవం, ట్రసన్ట వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించగా ముగింపు కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటంతో శాలువాతో సత్కరించారు. అనంతరం సామూహిక భోజనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా ఆలయ వార్షికోత్సవం కార్యక్రమానికి తప్పకుండా హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని ఉన్నట్లు అప్పటినుండి తమకు మంచి కలగడంతో, ఆరోగ్యంగా ఉండడంతో ఆలయ దర్శనానికి వస్తున్నట్లు రాజాపేట మండల ఆర్యవైశ్యులు చెప్పారు. మహిమగల కైలాసపురం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనంతో, ఆలయ అర్చకులు వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వచనం తమకెంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, ఇమ్మడి శ్రీనివాసులు, చెట్లపల్లి శ్రీధర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

*వలిగొండ ప్రభాతవార్త:*
మండలంలోని గోకారం గ్రామానికి చెందిన నారి అశోక్ కూతురు నారి మనీష(20) అదృశ్యం అయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లఓ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు. పూర్తి వివరాలు మనీషకు వివాహం జరిగిన అనంతరం 6 నెలల క్రితం విడాకులు తీసుకోవడం జరిగింది. అప్పటి నుండి ఇంటి వద్దనే ఉంటుంది. ఈనెల 23న బంధువుల ఊరు సూర్యాపేటకు వెళ్లి తిరిగి గోకారం రావడానికి బయలు దేరింది. ఆమె సెల్ ఫోన్ నెంబర్ 8096307990 స్విచ్ ఆఫ్ కావడంతో దగ్గర బంధువుల వద్ద సమాచారం తెలుసుకొని లేక పోవడంతో అదృశ్యం అయిందని కాంప్లైంట్ ఇవ్వడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## యాదాద్రి మేడారం చల్లూరులో తిరుగువారం పండుగ

*రాజాపేట ప్రభాతవార్త:*
రాజాపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర సందర్భంగా తిరుగు వారం పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు మాఈ సర్పంచి వంచ వీరారెడ్డితో పాటు ఇతర నిర్వాహక సభ్యులు చల్లూరు గ్రామస్తులు, పరిసర గ్రామాల భక్తులు ఆలయ పూజారులు పాల్గొన్నారు. గద్దెలను శుద్ధి చేశారు. తెలిసి తెలియక చేసిన తప్పులను మన్నించాలని కోరుతూ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.



## తుర్కలషాపురంలో పౌర హక్కుల దినోత్సవం

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో గురువారం దళితవాడలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో కుల, మత, ప్రాంతీయ, వర్ణ, వర్గ, వివక్షతకు గురికాకుండా రాజ్యాంగ బద్ధంగా పొందు పరిచిన చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి దళితుల సంక్షేమం కోరి తమ రక్షణార్థం ఆపద సమయంలో ఎలా రక్షణ పొందాలనే అంశంపై ఈ కార్యక్రమం ప్రతి నెల చివరి శుక్రవారం నిర్వహిస్తున్నామని, ఉద్దేశ పూర్వకంగా దళితులను అవమానపరిచే, వారికి నష్టం వాటిల్లే సంఘటనలు ఉన్న, రాజ్యాంగ బద్ధంగా పొందపరిచిన చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి విచారణ ఆధారంగా శిక్షలు తప్పవని దళితులు మీ రక్షణ కవచాలైన ప్రతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్ఐ యాకన్న, ఏఎస్ఐ ఇంద్రపల్లి ప్రకాష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమణారెడ్డి, కార్యదర్శి రామ్‌నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

*వలిగొండ ప్రభాతవార్త:*
ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 135 మంది విద్యార్థులకు కానీ 133 మంది పరీక్షలు హాజరైయ్యారు. లోతుకుంట మోడల్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రంలోని 173 మంది విద్యార్థులకు 169 మంది విద్యార్థులు హాజరైయ్యారు. గురువారం పరీక్షా కేంద్రాలను స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్‌తో పాటు జిల్లా ఇంటర్ బోర్డు అధికారిని రమణి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు

## యాదాద్రి భువనగిరి వార్త

## ప్రమాదపుటంచున కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

*మర్రిగూడ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
మర్రిగూడ మండలంలో లెంకలపల్లి గ్రామం కట్లుముల్ల సుమన్‌రెడ్డి ఇంటిముందు ప్రమాదబరితంగా విరిగిపోయి కూలడానికి సిద్ధంగా నోరు తెరిచి ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని బాధితుడు ట్రాన్స్‌కో అధికారులను కోరుతున్నారు.స్థానికంగా ఉన్న లైన్‌మెన్‌కు 10మార్లు ఫోన్ చేసినా నిర్లక్ష్యం వహిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు సంబందిత అధికారులను ప్రమాదకరంగా విరిగిపోయి ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కోరినట్లు తెలిపారు.నాంపల్లి ఏడి,మర్రిగూడ ఏఈకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. గాలివానకు కూలే ప్రమాదం ఉన్నదని,తమ ఇంటిముందు ఉన్న స్తంభాన్ని తొలగించే చర్యలు చేపట్టాలని బాధితుడు సుమన్‌రెడ్డి కోరారు.ఈ విషయంపై మర్రిగూడ ఏఈని వివరణ కోరగా,తానే స్వయంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.



## ఇసుక ట్రాక్టర్ బోల్తా యువ డ్రైవర్ మృతి

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*
మండల కేంద్రం శివారులో పునాది గాని కాలువలో గురువారం ఇసుక ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో యువకుడు మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరుకు చెందిన గట్టు చందు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం కామునిగూడెంలోని విక్కేరు వాగులో ఇసుక లోడ్ చేసుకొని సమీపంలోని పల్లెర్ల గ్రామంలో అన్లోడ్ చేసి తిరిగి వాగుకు వెళ్తూ ప్రమాదవశాత్తు ఆత్మకూరు సమీపంలోని పునాది గాని కాలువలో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. డ్రైవర్ చందు డాక్టర్ ఇంజన్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రైతులు ప్రమాదాన్ని గుర్తించి మృతుని కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని భోనగిరి ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు. మృతునికి భార్య కావ్య రెండేళ్ల కూతురు ఉన్నారు.



## భూదాన్ పోచంపల్లి మండల కెమ్మిస్ట్ అండ్ డ్రగిస్ట్ నూతన కార్యవర్గం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*
గురువారం స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు చిరందాస్ ధనంజయ్య, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ గడ్డం వెంకటేశం, జిల్లా డైరెక్టర్ వారాల యాదిరెడ్డి వారి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా అమృతం అశోక్, ఉపాధ్యక్షులుగా వేముల వెంకటేశం, డాక్టర్ సీత భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుద్దేటి సుధాకర్, సహాయ కార్యదర్శిగా రుద్ర ప్రభాకర్, కోశాధికారి చెరుకు ఆనంద్, గౌరవసలహాదారులు సోమవారపు లక్ష్మినారాయణ, తదితర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



## చిర్రమల్లయ్యను పరామర్శించిన నల్లమోతు భాస్కర్‌రావు

వేములపల్లి ప్రభాతవార్త:

వేములపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కాలుజారి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో మల్లయ్య కుడి కాలు విరిగిపోయిది. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీసాయి ఆర్థో కేర్ సెంటర్లఓ చికిత్స పొందుతున్న చిర్ర మల్లయ్య యాదవ్‌ను మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు గురువారం పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్య సేవలను సంబంధిత వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. చిర్ర మల్లయ్య యాదవ్ త్వరగా కోలుకోవాలని భాస్కర్‌రావు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎసన ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు



చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ మాజీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ వేములపల్లి మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జడ రాములు యాదవ్, నాయకులు జడ మట్టయ్య యాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయడం హర్షించదగ్గ విషయం

మోత్కూర్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్టులను భర్తీ చేయడం హర్షించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన ప్రజాపాలనకు ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## వైద్య రంగ చరిత్రలో అరుదైన శ్త్రాస చికిత్స

శాలిగౌరారం ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గం చెందిన తిరుమలగిరి వాసి అస్లాం 23 సంవత్సరాలు అతనికి పూర్తిగా విరిగి విడిపోయిన చేయిని అతికించి కాపాడిన డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ వైద్య రంగ చరిత్రలో అరుదైన శాస్త్ర చికిత్సను చేసినటువంటి పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్ గౌడ్. హైదరాబాద్ బహానగరంలో తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ పేదలకు సేవ చేస్తున్నటువంటి ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ యొక్క సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు.

## హాలియా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం

### - నెగ్గిన కాంగ్రెస్, కోల్పోయిన బీఅర్ఎస్

### - హాజరైన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 29:

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలోని బీఅర్ఎస్ పార్టీకి చెందిన చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్‌లపై గురువారం మిర్యాలగూడ అర్‌డీవో చెన్నయ్య అధ్యక్షతన అవిశ్వాసం పెట్టగా అవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ నెగ్గింది. మున్సిపాలిటీలో 12 మంది సభ్యులకు గాను 10 మంది హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడంతో అర్‌డీవో చెన్నయ్య అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించారు. దీంతో బీఅర్ఎస్ పార్టీ హాలియా మున్సిపాలిటీని కోల్పోయింది. ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సమావేశానికి హాజరైన అవిశ్వాసానికి సరిపోను సభ్యులు ఉండడంతో తాను అవిశ్వాసంలో పాల్గొనలేదు. అవిశ్వాసం నెగ్గిన విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని త్వరలోనే నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. అవిశ్వాసంలో 8 మంది కాంగ్రెస్ పార్టీ వారు, ఇద్దరు బీఅరెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కూడా అనుకూలంగా ఓటు వేశారు. సమావేశంలో కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, దీప్తి, యడవల్లి అనుపమ, గౌని సుధారాణి, చంద్రకళ, ఎల్లమ్మ, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, వర్ర వెంకట్‌రెడ్డి, నల్లమోతు వెంకటయ్య, నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 29:

కారు ఢీకొని నర్సింగ్ శేఖర్(36) అనే వ్యక్తి మృతి చెందడం, మరోకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన అనుముల మండలం శ్రీనాథపురం గ్రామ శివారుల్లోని బీపీఈడీ కళాశాల వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన నర్సింగ్ శేఖర్, నర్సింగ్ రాములు శేర్‌లింగోటం వద్ద పంక్షన్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా నల్లగొండ నుంచి వస్తున్నకారు బైక్‌ను ఢీకొనడంతో నర్సింగ్ శేఖర్ అక్కడిక్కడే మృతి చెందాడు. నర్సింగ్ రాములు తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రస్తుతం రాములు మలక్‌పేట యశోద అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుని అన్న పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి తెలిపారు.

## మూడవ సారి ప్రధాని మోదీనే:శ్రీవర్ధన్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 29:



దేశంలో మూడవ సారి కూడ మోదీనే ప్రధాని అవుతారని బీజేపీ విజయ సంకల్పయాత్ర ప్రముక్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 21 నియోజకవర్గాల్లో 11 రోజుల పాటు బీజేపీ విజయసంకల్ప యాత్ర కొనసాగుతుందన్నారు. కాశ్మీర్‌లో 370 అర్టికల్ రద్దు చేయడంతో దేశంలో ఉగ్రవాదం తగ్గిపోయిందన్నారు. ముస్లీం తలాక్ బిల్లును రద్దు చేసిన ఘనత బీజేపీకి దక్కిందన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అయోధ్య రామమంది ర నిర్మాణం బీజేపీతోనే సాధ్యమైందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు పరచడంలో రేవంత్‌రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలం చెందిందని అయన అరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు జితేంద్ర గుప్తా, కొంపల్లి శ్రీనివాస్, మన్నెం రంజిత్‌యాదవ్, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, మన్మదరెడ్డి, పానుగోతు రవినాయక్, ఉయ్యాల నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా జెడ్‌పీహెచ్‌ఎస్‌లో ఫేర్‌వల్ డే

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 29:

హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఫేరవల్ ఢేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదివి లక్ష్య సాధనలో ముందుకు పోతు తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ఉస్మానియా మసీద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

హుజూర్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్. మన్సూర్ అలీ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో కోదాడ ఎమ్మేల్యే పద్మావతిరెడ్డిని కలిసి ఉస్మానియా మసీద్‌కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మేల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ మాట్లాడుతూ ముస్లీం సొదరులకు రంజాన్ మాసం సమీపిస్తున్న సందర్భంగా వారు ఉపవాస దారులకు, నమాజీలకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు లేకుండా వక్ఫ్‌బోర్డు ద్వారా నిధులు మంజూరు చేసి ఉస్మానియా మసీద్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మసీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్. బిక్కన్ సాబ్, రజాక్ బాబా, జలీల్, జానీమియా, తదితరులుపాల్గొన్నారు.

## గురుకుల డీగ్రీ లెక్చరర్గా ఎంపికైన సమీరున్నీసా

హుజూర్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్. సమీరున్నీసా తెలంగాణ గురుకుల డిగ్రీ లెక్చరర్ పరీక్షలో ర్యాంకు సాధించి చరిత్ర అధ్యాపక పోస్టకు ఎంపిక య్యారు.గతంలో సమీరు న్నీసా వీఆర్‌వో, పంచాయి తీ సెక్రటరీ ఉద్యోగాలను సాధించారు. ఆమె సివిల్ సర్వీస్ ఉద్యోగం సాధించడం కోసం ప్రయత్నిస్తున్నారు. ఆమె తల్లి అశ్రపున్నిసా బేగం ఎక్సైజ్ సీఐగా కాకినాడ జిల్లా సామర్లకోటలో పనిచేస్తున్నారు. సమీరున్నీసా సోదరుడు రోహిత్ జానీ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్ట్ సాధించిన సమీరున్నీసాను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందించారు.

## ఓపెన్ ఐస్ సొసైటీ ద్వారా 50కేజీల బియ్యం అందజేత

హుజూర్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన భూక్య నరసింహ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఓపెన్ ఐస్ సొసైటి వారు గురువారం భూక్య నరసింహకు 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓపెన ఐస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో తమ సొసైటీ ఎల్లపుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చందు, కోడిమేల లక్ష్మణ్, వల్లపుదాసు కృష్ణ, మీసాల సంతోష్ కుమార్, యూసఫ్, దగ్గుపాటి బాబురావు, దగ్గుపాటి సుశీల తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం

*పెద్దవూర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:*
పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. గురవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు అయినటు వంటి నాశబోయిన వెంకమ్మ స్వర్గస్తులు అయ్యారు. నాకు సమాచారం అందిన వెంటనే కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీనెంబర్ 9581742356కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమన్నారు. దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికి ఉన్నని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో



దైవత్వాన్ని అలవరుచ్చకుని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గుర్రై మృతి

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన ఒర్సు వీరస్వామి (43) పాముకాటుకు గుర్రై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధి రీత్యా వీరస్వామి తన కుటుంబంతో కరీంనగర్‌లో జీవనం కొనసాగిస్తుండగా నాలుగు రోజుల క్రితం తల్లికి ఆరోగ్యం బాగా లేదని తెలిసి చూసి వెళ్లేందుకు గోవిందాపురంలోని ఇంటికి చేరుకున్నాడు. కాగా ఈనెల 28 రాత్రి మూత్ర విసర్జన కోసం ఇంటిలోని బయటకు వచ్చిన వీరస్వామి తనను ఏదో కుట్టినట్లు అనిపించిందని తల్లికి చెప్పి పడుకోగా అదే రాత్రి మృతి చెందాడు. నోటిలో నుండి నురగలు వచ్చి చనిపోయి ఉండడంతో వీరస్వామి పాము కాటుకు గుర్రై మృతి చెందినట్లు గుర్తించారు. కాగా మృతుడి భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

*పెద్దవూర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:*
దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తిర్మలగరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెప్పలమడుగు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొన్న యడవెల్లి దిలీప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు గురువారం తెప్పలమడుగు గ్రామానికి వచ్చి భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. అలాగే గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు అడగానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.50వేల విరాళం ప్రకటించడం జరిగింది. పూజారి శర్మ అంగరంగవైభవంగా పూజలు నిర్వహించడం జరిగింది. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చాలా ఘనంగా పూజలు నిర్వహించడం జరిగిందని దిలీప్‌రెడ్డి కొనియాడారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కలసాని చంద్రశేఖర్‌యాదవ్, కోడుమూరి నారాయణరెడ్డి, గడ్డం సజ్జన్, ఉపసర్పంచ్ నాగరాజు, పల్లబోయిన నాగార్జున, వీరబోయిన



నాగయ్య, నడ్డి సత్యం, పల్లబోయిన మల్లేష్, పల్లబోయిన రమేష్, తరి పెద్దమల్లయ్య, కుంటిగొర్ల రాజశేఖర్, తరి రాంబాబు, ఆరూరి వెంకటయ్య, పల్లబోయిన రామలింగయ్య, వీరబోయిన శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయాలి

*కేసముద్రం రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*
నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయాలని మండలంలోని ఉప్పరపల్లి గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక బాలవికాస వాటర్‌ప్లాంట్ సెంటర్‌లో సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా గొర్రెలు మేపుకోవడానికి 10ఎకరాల భూమిని కేటాయించాలని దీంతో పాటు ఎస్సారెస్పి కాలువలకు ఉన్న చెట్లను మేపుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, మెండే వెంకన్న, రాజబోయిన యాదగిరి, కంచ వీరయ్య, యాకస్వామి, వీరబోయిన రవి, రాజబోయిన నరేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఉద్యోగాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

*తుంగతుర్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062పోస్టులను భర్తీ చేయడం నిరుద్యోగులకు శుభవార్త విషయమని ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రత్యేకంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన ప్రజాపాలనకు ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను విస్మరించడం బాధాకరమైన విషయం అని అన్నారు.



వరుస వివిధ ఉద్యోగాల నియమకాలతో యువతకు అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ద్వారా జిల్లా కేంద్రాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న స్టడీ సెంటర్లను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని, కొత్త డీఎస్సీ వాటిని పరిగణలోనికి తీసుకుంటామని విద్యాశాఖ తెలిపినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తుంగతుర్తి మండలంలో అత్యధిక ఉద్యోగాలు పొందాలని కోరారు.


# ఎఎన్ఎంలు భాధ్యతాయుతంగా పని చేయాలి

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*
శాఖాపరంగా ఎఎన్ఎంలకు అప్పగించిన పనులను భాధ్యతాయుతంగా నిర్వహించాలని, శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న అంశాల ద్వారా తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష సూచించారు. మండలంలోని భూపతిపేట రైతు వేదిక భవనంలో గురువారం గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల పిహెచ్‌సిల పరిధిలోని 50 మంది ఎఎన్ఎంలకు ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థపై నిర్వహించిన ఒకరోజు శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేసారు. ఎఎన్ఎంలు తమ ఉపకేంద్రాల పరిధిలో హెచ్ఎంఐఎస్ కింద ప్రతి రోజు చేసే కార్యక్రమాలను రికార్డులలో పొందుపరచాలన్నారు. ఇమ్యునైజేషన్, గర్భిణీ స్త్రీల నమోదు, బాలింతలు, సంరక్షణ, హెచ్ఐవి కేసుల నమోదు వంటి అన్ని జాతీయ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏరోజు చేసిన పనిని ఆరోజే ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫలితాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి యమున, డిపిహెచ్ఎన్ మంగమ్మ, హెచ్ఇఓ లోక్యా, పిహెచ్ఎన్ కోమల, సూపర్‌వైజర్లు గణేష్, అరుణమ్మ, హేమలత, ట్రైనర్ రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మోత్కూర్,ప్రభాతవార్త:*
మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓగా ఏ.రక్షిత, ఎంఈఓగా జి.వాత్సల్య, ప్రధానోపాధ్యాయులుగా బి.శ్రీలత, ఉపాధ్యాయులు మానస, రాఖేష్, లోకేష్, యశ్వంత్, చరణ్, అమృత్, మధు, అరవింద్, త్రిశాంత్, ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, సౌజన్య, జ్యోతి, రజిత, త్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మీటింగ్

*మోత్కూర్,ప్రభాతవార్త:*
మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామంలో ఆర్ఐ సుమన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు. వారితోపాటు మోత్కూర్ ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ శృతి, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 29 – ప్రభాతవార్త:**

పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. శుక్రవారం పాతకొత్తగూడెంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో జరిగిన న్యాయ అవగామన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగం, చదువు కోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికంను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికాన్ని తగ్గించవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌనినసల్ జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ యశోద, అధ్యాపకులు అనురాధ, సునీత, విజయ సంగీత, అరుణ, అంజలి, శిరీష, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ హాస్టల్‌ను సందర్శించిన జడ్జి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి శుక్రవారం పాత కొత్తగూడెంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహం పరిసర ప్రాంతాతో పాటు సౌచాలయాలను పరిశీలించారు. వసతి గృహం వంటశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను హాస్టల్ నిర్వాహకురాలును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. భోజనం మెనూ అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, మెండు రాజమల్లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

**- హస్తం గూటికి చేరిన జెడ్పీ చైర్మన్ కంచర్ల**

**- మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 29 – ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పదేళ్ల పాలన నచ్చక ప్రజలు ఇచ్చిన తీర్పుతో దిమ్మతిరిగిపోయింది... అంతే కాకుండా మాకు స్థానిక నాయకత్వం ఉంది... స్థానిక ప్రజా ప్రతినిధులందరూ మా వెంటే ఉన్నారని భావించిన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగులుతోంది. ఎన్నికలకు ముందు వరుసగా బీఆర్ఎస్‌లో వలసలు వెళ్లిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ ఓడిపోవడం... హస్తం పార్టీ అధికారం చేపట్టడంతో ఇక అందరి చూపు కాంగ్రెస్ పార్టీ వైపే పడింది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ గూటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వలసబాట పట్టారు. అయితే గురువారం నాడు మాత్రం బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా రాంబాబు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పొంగులేటి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# టార్గెట్ సాధిస్తాం

**-రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపైనే దృష్టి**

**-సమిష్టి కృషితోనే బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి29 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నిర్దేశించిన టార్గెట్ సాధిస్తామని, గడిచిన మాసానికి సంస్థ నిర్దేశించి బొగ్గు లక్ష్యం10, 67,900లక్షల టన్నులకు గాను 8,57, 307లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 80 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన గురువారంస్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించవచ్చునని, సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపై దృష్టి పెట్టామన్నారు. ఫిబ్రవరి మాసంలో 80 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. 2023 ఏప్రిల్ 1 నుండి 2024 ఫిబ్రవరి వరకు 29 వరకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 108,21,500 టన్నుల లక్ష్యానికి గాను 119,14,257 టన్నులు సాధించి 110 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందన్నారు. గడిచిన మాసంలో 8,56,023లక్షల టన్నుల బొగ్గు




రవాణ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 14లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.73 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. 2023 ఏప్రిల్ 1 నుండి 2024 ఫిబ్రవరి 29వరకు 127.63 లక్షల క్యూబిక్ మీటర్లు తీసినట్లు ఏరియాలో 82 శాతం ఓబీ వెలికితీత నమోదైనట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, వీరభద్రం, సలగల రమేష్, కె.వెంకట్రావ్, అనురాధ, బాబుల్‌రాజ్, మేరీకుమారి, సింగు శ్రీనివాసరావు, జే. శ్రీనివాసరావు, షబ్బీరుద్దీన్‌లు పాల్గొన్నారు.

# మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 29 – ప్రభాతవార్త:**






కొత్తగూడెం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. మున్సిపాలిటీలో జరగ నున్న అభివృద్ధి పనులపై చర్చించారు. పారిశుధ్య పనులకు ట్రాక్టర్ వినియోగించేందుకు, చీపుర్లు కొనుగోలు, వాహనాల మరమ్మతులకు సంబంధించి ఆమోదం చేశారు. ట్రాక్టర్ వెల్లడింగ్ కోసం రూ.99 వేలు, పారిశుధ్య పనుల ట్రాక్టర్ రిపేర్లకు రూ.99 వేలు, డోర్ టూ డోర్ శానిటేషన్ పనులకు స్వచ్ఛ ఆటోల రిపేర్లకు రూ.99 వేలు, డోర్ టూడోర్ శానిటేషన్ పనులకు రూ.99 వేలు, పారిశుధ్య పనులకు చీపుర్లు కొనుగోలుకు రూ.99 వేలు, దోమల నివారణ కోసం రూ.99 వేలు, మొత్తం రూ.6,93,000 పురపాలక సంఘ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు పరిపాలనా ఆమోదం ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, మేనేజర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు సాహితి, రాము, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వీరభద్రాచారీ పాల్గొన్నారు.

# మారాయిగూడెంలో జాతరలో పోటెత్తిన భక్తజనం

**-అమ్మవార్లను దర్శించుకున్న భద్రాచలం ఎమ్మెల్యే, ఎంపీ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో మినీ మేడారంగా పిలవబడుతున్న శ్రీసమ్మక్క సారలమ్మలో భక్తులు గురువారం పోటెత్తారు. జాతర మూడవ రోజు 12 గంటలకు వన దేవత గుడికి వచ్చుట, సాయంత్రం 4 గంటలకు తల్లి దేవతను గుట్ట నుండి గుడికి తీసుకువచ్చే కార్యక్రమానికి గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ, అంగరంగవైభవంగా దేవతలను గద్దెలకు తీసుకుని వచ్చారు. అనేకమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.



**-అమ్మవార్లను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే**

మారాయిగూడెం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతర కమిటీ నిర్వహకులు ఎంపీ ఎమ్మెల్యేలను సాదరంగా ఆహ్వానించి గద్దెల వద్దకు తోడ్కొని వెళ్ళారు. గిరిజన ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రానున్న రోజుల్లో మారాయిగూడెం జాతర ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని మేడారం తరహాలో ప్రభుత్వం నుండి కూడా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జాతర నిర్వహిస్తున్న నిర్వహకులను అభినందించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవార్ల దర్శనం కలిగేలా తగిన జాగ్రతలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరబాలలు సోడి శాంతమ్మ, అచ్చెమ్మ, జాతర నిర్వాహక కమిటీ సభ్యులు ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్ష,కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, అపకా వీర్రాజు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, పిలకా నాగేందర్‌రెడ్డి, జీరి సత్యనారాయణరెడ్డి, పలువురు స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ డీఈపై కేసు నమోదు చేయాలని జర్నలిస్టుల డిమాండ్

**-నాగారం నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**-48 గంటల్లో న్యాయం చేయకపోతే ఉద్యమం ఉధృతం**

**-చెరువుపై సమగ్ర దర్యాప్తు చేయాలి**

*నాగారం ప్రభాతవార్త:*

విలేఖర్లను దూషించి, దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ శాఖ డీఈ పిచ్చయ్యపై తక్షణమే కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మీడియాపై దాడులకు నిరసనగా గురువారం నాగారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాగారం మండలంలో జర్నలిస్టులపై బెదిరింపులకు ప్పాలడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్ధమాన్ కోట గ్రామంఒలని పెద్దిన్ చెరువు పరిశీలన సందర్భంగా ఇరిగేషన్ డీ.ఈ.పిచ్చయ్య వ్యవహరించిన తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు. విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టరుకు వత్తాసు పలుకుతూ విలేఖర్లను కించపరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేట్‌గా తమకు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణలో నిర్దిష్ట బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. నిస్వార్థంతో అహర్నిశలు సమాజంలో బాధితుల పక్షాన నిలిచే తమపైనే దాడులు జరుగుతుంటే సామాన్యుడికి రక్షణ ఏదని ప్రశ్నించారు. ఏది వాస్తవ వార్త..!? ఏది సమాజ హితం...!? అనే అంశాలపై తమకు పూర్తి అవగాహన ఉందని, దానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే అధికారులే విలేకర్లపై దాడులను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేయడం హేయమన్నారు. ఇదే అలుసుగా అసాంఘిక శక్తులు ప్రజా ఆస్తులు, ప్రాణాలతో చెలగాటమడే ప్రమాదం ఉందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిన్నటి రోజున డీ.ఈ పిచ్చయ్యపై చేసిన ఫిర్యాదును ప్రస్తావించి, కేసు నమోదుకు డిమాండ్



చేశారు. అలాగే మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించి డీఈపై చర్యలు తీసుకోవడంతోపాటు అక్రమార్కులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 48 గంటల్లో న్యాయ విచారణ చేపట్టకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి అనంతరం రాష్ట్ర స్థాయి ఆందోళనకు సిద్ధం అవుతామని జర్నలిస్టులు హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్తుల, సామాన్యుల మనుగడ కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దాడులు బెదిరింపులతో తమను అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కొడవకంటి వెంకన్న, ఎల్మకంటి నరేష్, వంగూరి అంజయ్య, పోర్ల మహేందర్, నీరటి జోసెఫ్, బట్టు ఆంజనేయులు, గుండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు

**..ఆలస్యంగా వచ్చిన విద్యార్థిని వెనుతిరిగి పంపిన పరీక్ష నిర్వాహకులు**

*మర్రిగూడ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మోడల్ (ఆదర్శ) పాఠశాలలో గురువారం నిర్వహించిన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మోడల్ స్కూల్ సెంటర్‌లో భారత్, వెంకటేశ్వర, ఒకేషనల్ ఆదర్శ కాలేజీల విద్యార్థులు మొత్తం 434మంది కాగా, 385 మంది మాత్రం పరీక్షకు హాజరయ్యారు. 49మంది గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్దంగా ఒక విద్యార్థి మాత్రం 9:35 నిముషాలకు పరీక్ష రాయడానికి పరుగుపరుగున లోనికి వచ్చాడు. దీంతో పరీక్ష నిర్వాహకులు ఆలస్యంగా వచ్చినందుకు విద్యార్థినినీ వెనుతిరిగి పంపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివస్వరూపారాణి మాట్లాడుతూ పరీక్ష నిర్ధేశించిన సమయానికి ఒక్క నిముషం ఆలస్యంగా వచ్చినట్లైతే నియమ నిబంధన మేరకు చర్యలు తప్పవని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి సమయానుకూలంగా పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు.

# నైపుణ్య అభివృద్ధి నూతన జాతీయ విద్యా విధానం ప్రధాన లక్ష్యం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*




నైపుణ్య అభివృద్ధి సంయులిత తత్వం ఆవిష్కరణలకుజాతీయ విధానం అత్యంత ప్రాధాన్యం కల్పించిందని నాగపూర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా॥కల్పనా ప్రవీణ్ పాండే అన్నారు. గురువారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో "ఉన్నత విద్య పరివర్తనలో జాతీయ విధానం 2020 పాత్ర" అనే అంశంపై జరిగిన చర్చ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ విద్యావిధానం యొక్క అమలు తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు ఇచ్ఛకమైన విశయాలను ఎంచుకుని సృజాన్మకత విమర్శనాత్మక ఆలోచనలను, జిజ్ఞాసను పెంపొందిం ఆవిష్కరణలకు ప్రోత్సహించటం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. అనంతరం జాతీయ విద్యావిధానం అమలులో ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యాపకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేకమైన మార్పులను వివరించారు. దోస్త్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నచ్చిన కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం ఒక విప్లవాత్మకమైన మార్పు అని, విశ్వవిద్యాలయాల్లో ఎంట్రెన్స్ సెంట్రలైజ్డ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పరీక్ష ద్వారా జరపడం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో అంత్యాధునిక స్వాఏతిక పిరజ్ఞానంతో మూల్యాంకనం , సర్టిఫికేట్ల జారీ వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మరియు రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపుల్లో అనేక అనేక సమస్యలు తలెత్తుతున్నట్లు, అధ్యాపకుల కొరత సైతం పరిశోధనలకు అవరోధంగా మారుతున్న తీరును వివరించారు. విశ్వవిద్యాలయాల్లో మానవ వనరుల కొరత నానాటికి పెరిగిపోతున్నందున గుణాత్మక విద్యను అందించడం కష్టతరంగా మారుతున్న తీరును వివరించారు. సిలబస్ కూర్పులో స్థానిక అంశాలకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా॥గణేశం అన్నారు. నూతన విద్యావిధానం అమలులో మొదట కేంద్ర స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు అనేకమైన విధానపరమైన మార్పులు అవసరమని వివరించారు. తొలుత ఎంపిక చేయబడిన విద్యాలయాలు అమలు చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆపై విస్తరణకు వెళ్ళవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో మిరియాల రమేష్, దోమల రమేశ్, ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి, రేఖ, ఉపేందర్ రెడ్డి, వసంత, శ్వేత, కృష్ణ కౌండిన్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం రూ.18.6 లక్షలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను గురువారం గట్టుపైన స్వామి వారి మహామండపంలో అనంతరం గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో లెక్కించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గత 16 రోజులకు గాను అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,92,160/-, స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం రూ.14,71,520/- మొత్తం రూ.18,63,680 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు. గత సంవత్సరం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములకు గాను 20 రోజుల హుండీ ఆదాయం రూ.24,56,100/- వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేంద్రకుమార్, దేవాదాయ శాఖ సహాయ నల్లగొండ డివిజన్ పరిశలకురాలు ఎమ్.వెంకటలక్ష్మీ, శ్రీదుర్గా శివసాయి సేవా సమితి సభ్యులు నందిగామ, ఐడిబిఐ బ్యాంకు సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని గెలుపుకు బాట వేసుకున్నాడు

**..ఒకేసారి 3 ఉద్యోగాలు సాధించాడు**

*దేవరకొండ,29ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ఇతడు ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగమా వామ్మో సమయం వృధా అని భయపడుతున్న రోజుల్లో ఈ ఘనత సాధించాడు. ప్రభుత్వం ఇచ్చే చాలీ చాలని నోటిఫికేషన్‌లతో అందులోనే కటాఫ్ మార్కులతో సతమతమవుతూ ఎన్నిసార్లు పోటీ పరీక్షకు పదును పెట్టి సిద్ధం అయిన ఒకటి రెండు మార్కుల వ్యవధిలో కూడా ఉద్యోగం ప్రయత్నం విఫలం అవుతూ చాలావరకు యువకులు ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగులుగా స్థిరపడుతున్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టం అవుతుండగా, ఓ వ్యక్తి ఏకంగా 3ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుంటుంబమైన ఎరుకుల కృష్ణ ఏకంతా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించి అభినందనలు అందుకుంటూ స్థానిక యువతకు ఆదర్శంగా నిలిచాడు. సాధించిన మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా మెరిట్ మార్కులు రావడం ఎంతో ఆనందంగా ఉందని ,తన ఆనందానికి కృష్ణ గురువారం వ్యక్తం చేశారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఉద్యోగాలను సాధించాడు దేవరకొండలోని జిల్లా పరిషత్ జూనియర్ బాలుర కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్‌లో పిజి, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ కొండమల్లేపల్లిలో బీఈడి పూర్తి చేశాక దేవరకొండలో వివిధ ప్రైవేట్



కాలేజీలలో లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తూ వివాహం చేసుకున్నారు. భార్య ఇద్దరు పిల్లను పోషిస్తూ నిరాశ చెందకుండా ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో 2019లో గురుకుల నోటిఫికేషన్ వెలువడగా, ఉద్యోగం కోసం పరీక్షలు రాసినప్పటికీ ఉద్యోగం రాలేదు. కొద్ది రోజుల తరువాత ఔట్‌సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగంలో చేరాడు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టు విడువని విక్రమార్కునిలా సమయం వృధా చేయకుండా తక్కువ వేతనతో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నాడు. అదే సమయంలో జెఎల్, పిజిటి, టిజిటీ ప్రభుత్వ నోటిఫికేషన్ రావడంతో ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రిపేర్ అయ్యాడు. చివరికి 3ఉద్యోగాలలో విజయం సాధించాడు. అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.